

# విభారె

## తెలుగు దినపత్రిక

## VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శుక్రవారం 22 అక్టోబరు 2021 సంపుటి : 03 సంచిక : 69 పేజీలు : 4 వెల : రూ 3-00

# అక్టోబర్ 26న రైతు భరోసా రెండో విడత: సీఎం జగన్

## స్పందనపై కలెక్టర్లు, ఎస్పీలతో సీఎం జగన్ సమీక్ష



తాడేపల్లి: జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం స్పందన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇళ్ల నిర్మాణ ప్రగతి, జగనన్న శాశ్వత గృహహక్కు పథకంపై సమీక్ష నిర్వహించారు. గ్రామ సచివాలయాలు, విలేజ్ అర్బన్ హెల్త్ క్లినిక్స్, వైఎస్సార్ డిజిటల్ లైబ్రరీలు, ఆర్బీకేల నిర్మాణాల ప్రగతి గురించి సీఎం జగన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామ, వార్డు సచివాలయాల తనిఖీలపై కూడా ఈ సమీక్షలో సీఎం జగన్ చర్చించారు. ఖరీఫ్ అవసరాలు, రబీ సన్నద్ధతపై అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు–భూరక్ష పథకంపై సమీక్ష నిర్వహించారు.

ఉపాధిహామీ:

ఉపాధిహామీ పనులపై ప్రత్యేక దృష్టిపెట్టండివిజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం, అనంతపురంజిల్లాల్లో మెటీరియల్ కాంపొనెంట్ వినియోగంపై తగిన దృష్టిపెట్టండి

కృష్ణా, తూర్పుగోదావరి, కర్నూలు జిల్లాలు గ్రామ సచివాలయాల నిర్మాణాల విషయంలో వెనకబడి ఉన్నారువెంటనే సచివాలయాల భవనాలను పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలిరైతు భరోసా కేంద్రాలకు సంబంధించి భవనాలను కూడా పూర్తిచేయాలికర్నూలు, కృష్ణా, తూర్పుగోదావరి జిల్లాలకు చెందిన కలెక్టర్లు దృష్టిపెట్టాలివైయస్సార్ హెల్త్ క్లినిక్స్‌పైనా దృష్టిపెట్టాలని సీఎం ఆదేశంగ్రామాల్లో డిజిటిల్ లైబ్రరీలను ఏర్పాటు చేస్తున్నాంఅవాతంరాలు లేకుండా ఇంటర్నెట్‌ను సరఫరాచేస్తాందీనివల్ల వర్క్‌హోం కాన్సెప్ట్ సాకారం అవుతుందిడిజిటల్ లైబ్రరీల నిర్మాణంపై దృష్టిపెట్టాలితొలివిడతలో భాగంగా 4314 లైబ్రరీలను నిర్మిస్తున్నాంఈ లైబ్రరీల నిర్మాణానికి సంబంధించి అన్నిరకాల చర్యలు తీసుకోండిఅనంతపురం, చిత్తూరు, తూర్పుగోదావరి, విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలకు చెందిన కలెక్టర్లు ప్రత్యేక దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందిపంట కొనుగోలు జరగాలంటే ఇ? క్రాపింగ్‌చేయాలిఇ క్రాపింగ్ చేయించడమన్నది ఆర్బీకేల ప్రాథమిక విధిఇ క్రాపింగ్‌పైన కలెక్టర్లు, జాయంట్ కలెక్టర్లు దృష్టిపెట్టాలియాప్ పైనకూడా కలెక్టర్లు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలిఎక్కడ రైతులకు ధరల విషయంలో నిరాశజనక పరిస్థితులు ఉన్నా.. సీఎం యాప్‌ద్వారా... పర్యవేక్షణ చేసి వెంటనే రైతులను ఆదుకునే చర్యలు తీసుకోవాలిఇ క్రాపింగ్‌చేసిన తర్వాత డిజిటల్ రశీదుతోపాటు, భౌతికంగా కూడా రశీదు ఇస్తున్నారా లేదాచూడాలిగ్రామంలోని ప్రతి ఎకరా కూడా ఇ?క్రాపింగ్‌జరగాల్సిందేఇ క్రాపింగ్‌ఉంటనే పంటలబీమా, సున్నావడ్డీ, పంటకొనుగోళ్లు, ఇన్‌పుట్‌సబ్సిడీ ... ఇవన్నీకూడా సవ్యంగా జరుగుతాయిఅగ్రికల్చర్ అడ్వైయిజరీ మీటింగ్స్ కచ్చితంగా జరిగేలా చూడాలినెలలో మొదటి శుక్రవారం ఆర్బీకేల స్థాయిలో, రెండో శుక్రవారం మండలస్థాయిలో, మూడో శుక్రవారం జిల్లాల స్థాయిలో అడ్వైయిజరీ సమావేశాలు జరగాలినాలుగో శుక్రవారం వ్యవసాయశాఖకార్యదర్శి సమక్షంలో రాష్ట్రస్థాయిలో సమావేశం జరగాలి:ఈ సమావేశాల్లో వచ్చే సలహాలు, సూచనలు కొనసాగాలివిత్తనాలు, ఎరువులు, పురుగుమందులు నాణ్యమైన వాటిని ఆర్బీకేల ద్వారా పంపిణీచేయాలినెల్లూరులో జరిగిన ఘటన నాదృష్టికి వచ్చింది.

దీనిపై కఠిన చర్యలు తీసుకోమని చెప్పాంఎంప్యానెల్ అయిన కంపెనీలకు సంబంధించిన ఉత్పత్తులనే ఇవ్వాలిసీడ్‌కార్పొరేషన్.. ఈ ఉత్పత్తులను సమగ్రంగా పరిశీలించాలిఆర్బీకేల ద్వారా ఇస్తున్నవాటికి రాష్ట్ర ప్రభుత్వం గ్యారెంటీ ఇస్తుందన్న విషయాన్ని మరిచిపోవద్దుకలెక్టర్లు నుంచి అందరూ కూడా సమిష్టిగా బాధ్యత వహించాలి

# దేశానికి బలమైన రక్షణ కవచం : మోదీ



న్యూఢిల్లీ : వందేళ్ళలో అతి పెద్ద మహమ్మారిపై పోరాటంలో మన దేశానికి 100 కోట్ల వ్యాక్సిన్ డోసులతో బలమైన రక్షణ కవచం లభించిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. ఇన్ఫోసిస్ ఫౌండేషన్ విశ్రామ్ సదన్‌ను గురువారం ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, 2021 అక్టోబరు 21 చరిత్రలో ఓ ప్రత్యేకమైన రోజుగా నిలుస్తుందన్నారు. 2021 జనవరి 16న వ్యాక్సినేషన్ ప్రారంభమైనప్పటి నుంచి గురువారం ఉదయం 10 గంటల వరకు 100 కోట్ల వ్యాక్సిన్ డోసులను ప్రజలకు ఇచ్చినట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇది అమెరికాలో ఇచ్చిన వ్యాక్సిన్ డోసుల కన్నా రెట్టింపు, జపాన్‌లో కన్నా ఐదు రెట్లు, జర్మనీలో కన్నా తొమ్మిది రెట్లు, ఫ్రాన్స్‌లో కన్నా 10 రెట్లు అధికం. న్యూఢిల్లీలోని అఖిల భారత వైద్య, విజ్ఞాన శాస్త్రాల సంస్థ (ఎయిమ్స్)లోని ఝజ్జర్ క్యాంపస్‌లో ఉన్న నేషనల్ కేన్సర్ ఇన్‌స్టిట్యూట్ వద్ద నిర్మించిన ఇన్ఫోసిస్ ఫౌండేషన్ విశ్రామ్ సదన్‌ను మోదీ వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా గురువారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, చరిత్రలో ప్రత్యేకమైన రోజుగా 2021 అక్టోబరు 21కి స్థానం దక్కిందన్నారు. కాసేపటి క్రితం 100 కోట్ల వ్యాక్సిన్ డోసుల పంపిణీ మైలురాయిని మన దేశం దాటిందన్నారు. 100 ఏళ్ళలో అతి పెద్దదైన మహమ్మారితో పోరాటంలో 100 కోట్ల వ్యాక్సిన్ డోసులతో మన దేశానికి బలమైన రక్షణ కవచం లభించిందన్నారు. ఈ విజయం భారత దేశానికి, ప్రతి భారతీయునికి దక్కుతుందని తెలిపారు. దేశంలోని వ్యాక్సిన్ తయారీ కంపెనీలు, వ్యాక్సిన్ రవాణాలో పాలుపంచుకున్నవారు, వైద్య రంగంలో నిపుణులు, టీకాలు ఇచ్చిన సిబ్బంది, తదితరులందరికీ మోదీ ధన్యవాదాలు తెలిపారు. విశ్రామ్ సదన్ భవనాన్ని ఇన్ఫోసిస్ ఫౌండేషన్ నిర్మించిందని, విద్యుత్తు, నీరు, భూమి కోసం అయ్యే ఖర్చులను ఎయిమ్స్ భరించిందని చెప్పారు. సుధా మూర్తి బృందాన్ని, ఎయిమ్స్ మేనేజ్‌మెంట్‌ను అభినందించారు. ఆరోగ్య సేవలను బలోపేతం చేయడానికి దేశంలోని కార్పొరేట్, ప్రైవేటు రంగాలు, సోషల్ ఆర్గనైజేషన్లు నిరంతరం కృషి చేస్తున్నాయన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా ఇన్ఫోసిస్ ఫౌండేషన్ 806 పడకల విశ్రామ్ సదన్‌ను నిర్మించింది. కేన్సర్ రోగులకు పరిచర్యలు చేయడానికి వచ్చేవారికి ఏసీ వసతిని ఇక్కడ కల్పిస్తారని ప్రధాన మంత్రి కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది.

# నేటి నుంచి పోలీసులకు వీక్లీ ఆఫ్ అమలు: సీఎం జగన్



విజయవాడ: విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో గురువారం జరిగిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హాజరయ్యారు. ఉదయం 8 గంటలకు స్టేడియం చేరుకుని.. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అమరవీరులు పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సీఎం జగన్ ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. "దేశవ్యాప్తంగా నేడు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకుంటున్నాం. గత 62 ఏళ్లుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. గత ఏడాది కాలంగా దేశ వ్యాప్తంగా 377 మంది పోలీసులు విధి నిర్వహణలో అమరులైతే.. మన రాష్ట్రానికి చెందిన వారు 11 మంది ఉన్నారు. ఈ అమరవీరులందరికి నేడు రాష్ట్రప్రభుత్వం తరపున శ్రద్ధాంజలి ఘటిస్తున్నాను. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాను" అన్నారు. "పోలీసుల బాగోగుల గురించి ఆలోచించి.. దేశంలోనే మొట్టమొదటిసారిగా వారికి వీక్లీఆఫ్ ప్రకటించిన ప్రభుత్వం మనదే అని తెలుపుతున్నాను. కోవిడ్ కారణంగా దీన్ని అమలు చేయలేకపోయాం. ఇప్పుడు వైరస్ ప్రభావం తగ్గింది కనుక నేటి నుంచి దీన్ని అమల్లోకి తీసుకువచ్చేందుకు శ్రీకారం చుట్టనున్నాం" అని



సీఎం జగన్ తెలిపారు.

"పోలీసు శాఖలో భారీగా ఉద్యోగ నియామకాలు చేపడతాం. కోవిడ్ వల్ల చనిపోయిన పోలీసులకు 10 లక్షల రూపాయలు మంజూరు చేశాం. కరోనా బారిన పడిన పోలీసులకు ప్రత్యేక వైద్య సేవలు అందించాం. హోంగార్డుల ప్రత్యేక వేతనాన్ని కూడా పెంచాం. గత ప్రభుత్వం పోలీసుశాఖకు బకాయి పెట్టిన 15 కోట్ల రూపాయలు విడుదల చేశాం" అని సీఎం జగన్ తెలిపారు.

తప్పు చేస్తే ఎవర్నీ వదలొద్దు: సీఎం జగన్

"రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ అతి ముఖ్యమైన విషయం. రాష్ట్రంలో శాంతి భద్రతలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. పోలీసులు ఎక్కడా రాజీ పడొద్దు. తప్పు చేస్తే ఎవర్నీ వదలొద్దు. చట్టం ముందు నిలబెట్టండి. మహిళలు, చిన్నపిల్లలు, బడుగు, బలహీన వర్గాల విషయంలో రాజీ పడొద్దు. రాజకీయ నేతల్లో కూడా అసాంఘిక శక్తులను చూస్తున్నాం. అలాంటి వారిని ఏమాత్రం ఉపేక్షించొద్దు" అని సీఎం జగన్ సూచించారు.

# అధికారం దక్కలేదని చిచ్చుపెడుతున్నారు: సీఎం జగన్

విజయవాడ: "ముఖ్యమంత్రిని దారుణంగా బూతులు తిడుతూ.. సీఎంను అభిమానించే వాళ్లు తిరగబడి.. తద్వారా గొడవలు సృష్టించాలని కొందరు కుట్రలు చేస్తున్నారని" ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. "నేరాల్లో కొత్త కోణం కనిపిస్తోంది. అధికారం దక్కలేదని చీకట్లో విగ్రహాలను ధ్వంసం చేస్తున్నారు.. ఆలయాల



రథాలను తగలబెట్టారు. అధికారం దక్కలేదని సంక్షేమ పథకాలను అడ్డుకుంటున్నారు.. కులాల మధ్య చిచ్చు పెడుతున్నారు.. పేద పిల్లలకు ఇంగ్లీష్ మీడియాన్ని అడ్డుకున్నారు. చివరకు ముఖ్యమంత్రిని కూడా దారుణమైన బూతులు తిడుతున్నారు. ఇది కరెక్టేనా.. ఇలా తిట్టడం కరెక్టేనా.. ఆలోచించండి. సీఎంను అభిమానించే వాళ్లు తిరగబడాలి.. తద్వారా గొడవలు సృష్టించాలని కుట్రలు చేస్తున్నారు. ఇది అనైతికం.. అధర్మం.. పచ్చి అబద్ధం" అన్నారు.


పథకం ప్రకారం రాష్ట్రం పరువు తీస్తున్నారు..

"పథకం ప్రకారం.. అక్కసుతో రాష్ట్రం పరువు తీస్తున్నారు. రాష్ట్రంలో అశాంతి సృష్టించాలని చూడటం సమంజసమేనా. అధికార పార్టీ పాలన మెచ్చుకుంటూ ప్రజలు అన్ని ఎన్నికల్లో గెలిపించారు. తనవాడు గెలవలేదని రాష్ట్రంలో కుట్రలు చేస్తున్నారు. ఇతర ప్రాంతాల్లో ఉంటూ రాష్ట్రంలో నేరాలు చేసేందుకు యత్నిస్తున్నారు. డ్రగ్స్‌తో ఏపీకి ఎలాంటి సంబంధం లేదని ఏపీ డీజీపీ, డీఆర్ఐ చెప్పినా అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. డ్రగ్స్ ఏపీ అంటూ పచ్చి అబద్ధాలను గోబెల్స్ ప్రచారం చేస్తున్నారు. కొందరు రాష్ట్ర పరువు, ప్రతిష్టలను దిగజారుస్తున్నారు. రాష్ట్రంలో భావోద్వేగాలు పెరగాలని చూస్తున్నారు" అని తెలిపారు.

# పోలీసులు స్పందించలేదు

## చంద్రబాబు నాయుడు

అమరావతి ప్రజాస్వామ్యాన్ని విధ్వంసం చేస్తున్నారు. మీకు చిత్తశుద్ధి వుంటే డ్రగ్స్ అరికట్టండి. మాపై కాదు మీ ప్రతాపం.. హెరాయిన్, డ్రగ్స్, గంజాయి వాడే వారి మీద చూపండని టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గురువారం ప్రారంభమయిన 36 గంటల దీక్షలో అయన మాట్లాడారు. జగన్ లాంటి విభిన్నమైన వ్యక్తిని సరిచేసే శక్తి టీడీపీకే వుంది. సమాజం సర్వనాశనం అయ్యాక పదువులు ఉంటే ఎంత లేకుంటే ఎంత? ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి ఏం చేయాలో చేసి చూపిస్తా..ఖబడ్దార్ అని అన్నారు. నిరసన దీక్ష ఎన్టీఆర్ భవన్ లో చేయడం ప్రత్యేకమైన పరిస్థితి. వచ్చిన సమస్య పట్ల ప్రజల్ని చైతన్యవంతం చేయడం గానీ, ప్రజలకు న్యాయం చేయడానికి అనేక విధాలుగా పోరాటం చేస్తాం. అందులో నిరాహార దీక్ష, ధర్నాలు చేస్తుంటాం. కానీ నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిరసన దీక్ష చేస్తున్నాం. దాడి జరిగిన చోట నుండే నిరసన దీక్ష చేస్తున్నాం. 70 లక్షల మంది కార్యకర్తలు నిర్మించుకున్న కార్యాలయం ఇది. తెలుగు ప్రజలకు పవిత్రమైన దేవాలయం. అలాంటి దేవాలయం మీద, కార్యకర్తల మనోభావాల మీద దాడి చేసే పరిస్థితికి వచ్చారంటే చాలా బాధాకరం. దేశ చరిత్రలో, నా 40 ఏళ్ల రాజకీయ అనుభవంలో పార్టీ కార్యాలయాలపై



ఇలాంటి దాడులు చూడలేదు. జరగరాని సంఘటనలు జరిగినప్పుడు ఆవేశంలో చిన్నవి జరగవచ్చుకానీ, ఒక పద్ధతిగా టీడీపీని తుదిముట్టించాలి, భయభ్రాంతులను చేయాలి, ఎవరైనా టీడీపీలో వుండాలన్నా, ప్రతిపక్షాలు మాట్లాడాలన్నా భయపెట్టాలనే ఉద్దేశంతో ఈ దాడులు చేస్తున్నారు. ఈ దాడులపైన పెద్ద కుట్రే జరిగింది. ఎన్టీఆర్ విగ్రహం ఇక్కడే వుంది. వైసీపీ వాళ్లు వచ్చినప్పుడు మేము వర్చువల్ మీటింగ్ లో ఉన్నాం. అప్పుడే 4.30 గంటలకు పట్టాభి ఇంటిపై దాడి జరిగిందని సమాచారం వచ్చింది. పట్టాభి భార్యను, 8 ఏళ్ల చిన్న అమ్మాయిని కాపాడాలని ఆలోచిస్తున్నాం, ఆలోపే ఇళ్లు మొత్తం ధ్వంసం చేశారు. మామాలుగా ఆవేశం వుంటే..రాయి వేసి, ఒక దెబ్బ కొడతాం. కానీ చిన్నపిల్ల వుంటే వారి మనోభావాలు ఆలోచించకుండా దాడి చేశారంటే వారి మనోభావాలు గుర్తుపెట్టుకోవాలి. పెద్దయ్యాక అదే మనోభావాలు గుర్తుంటాయి.

# టీడీపీ గుర్తింపు రద్దు చేయాలి: సజ్జల

అమరావతి: "చంద్రబాబు బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తున్నారు. ఆయనను ఇలానే దూషిస్తే ఊరుకుంటారా.. చంద్రబాబుకు తెలియకుండా పట్టాభి మాట్లాడతారా" అంటూ వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ప్రశ్నించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై టీడీపీ అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా విజయవాడలో నిర్వహించిన జనాగ్రహ దీక్షలో సజ్జల పాల్గొన్నారు.ఈ సదర్భంగా సజ్జల మాట్లాడుతూ.. "చంద్రబాబు చేసే దీక్ష చూస్తే నవ్వాలో.. ఏడ్వాలో అర్థం కావడం లేదు. ఆయన దీక్షలకు పట్టుమని పది మంది కూడా స్పందించడంలేదు. బూతులు తిట్టడం అనేది చేతగానివాళ్లు చేసే పని. సీఎం జగన్ సంయమనం పాటించాలని చెప్పారు. అందుకే మా కార్యకర్తలు సహనంగా ఉన్నారు.

# ఏపీ వ్యాప్తంగా జనాగ్రహ దీక్షలు

అమరావతి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై టీడీపీ అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జనాగ్రహ దీక్షలు కొనసాగుతున్నాయి. రెండున్నరేళ్లుగా సంక్షేమాభివృద్ధి పథకాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు మద్దతుగా నిలుస్తున్నారు. సీఎం వైఎస్ జగన్‌ను టీడీపీ నేత పట్టాభితో తీవ్ర పదజాలంతో దూషింపజేసిన చంద్రబాబు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ నిరసనలు తెలుపుతున్నారు.

అనంతపురం: టీడీపీ బూతు వ్యాఖ్యలకు నిరసనగా జిల్లా వైఎస్సార్ సీపీ కార్యాలయం ఎదుట ఎమ్మెల్యే అనంతవెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో జనాగ్రహ దీక్ష కొనసాగుతోంది.

కృష్ణాజిల్లా: సీఎం జగన్ పై టీడీపీ నేతలు చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా తిరువూరు వైఎస్సార్ కార్యాలయంలో "జనాగ్రహ దీక్ష దీక్షలో పాల్గొన్న ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, పిఏసియస్ ఛైర్మన్లు, పార్టీ నాయకులు,కార్యకర్తలు నిరసన తెలుతున్నారు.

పశ్చిమ గోదావరి జిల్లా: తణుకు రాష్ట్రపతి రోడ్ లో ఎమ్మెల్యే కారుమూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జనాగ్రహదీక్ష కొనసాగుతుంది. ఈ సందర్భంగా నేతలు.. సీఎం జగన్ పై టీడీపీ నేత పట్టాభి చేసిన అనుచిత వ్యాఖ్యలపై.. వైఎస్సార్సీపీ ఆర్ సీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పట్టాభి వెంటనే సీఎం జగన్ కు బేషరతుగా క్షమాపణలు చెప్పాలంటూ డిమాండ్ చేశారు. జనాగ్రహ దీక్షలో వైఎస్సార్సీపీ శ్రేణులు భారీగా పాల్గొన్నారు. పశ్చిమగోదావరి జిల్లాలోని పాలకొల్లు గాంధీ బొమ్మల సెంటర్లో జెడ్పీ చైర్మన్ కావురు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జనాగ్రహ దీక్షలో కొనసాగుతుంది. ఈ దీక్షలో మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ యడ్ల తాతాజీ,ఎంపిపి లు చిట్టూరి కనక లక్ష్మి,రావూరి వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

# దీక్ష పేరుతో చంద్రబాబు కొంగ జపం: పేర్ని నాని

అమరావతి: టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడుది ఎంత నీచత్వానికి అయిన తెగించే మనస్తత్వం అని ఏపీ మంత్రి పేర్ని నాని విమర్శించారు. 36 గంటల దీక్ష పేరుతో కొంగ జపం మొదలు పెట్టారని, కొంగ దీక్షలు చేస్తూ ఎవరిని మోసం చేస్తారని ప్రశ్నించారు. బూతులు సమర్థిస్తూ చంద్రబాబు దీక్షలు చేస్తున్నారా?, ఈ దీక్ష ఎవరి కోసమని మంత్రి నిలదీశారు. ప్రజలు ఆరాధించే గొప్ప మనిషిని బూతులు తిడతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.సభ్య సమాజం తలదించుకునే రీతిలో పదజాలం ఉందని అన్నారు. సిగ్గు వదిలేసి చంద్రబాబు ఇలా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు రాజకీయ జీవితమంతా దగ, దోపిడీ, కుట్రలేనని.. టీడీపీని ముంచడానికి చంద్రబాబు కొడుకు లోకేష్ ఒక్కడు చాలు. అమిత్‌షాపై రాళ్లదాడి చేసినప్పుడు ప్రజాస్వామ్యం గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు.



# సంపాదకీయం

శుక్రవారం 22 అక్టోబరు 2021

## సోషల్ మీడియా కోసం కొత్త చట్టం

సోషల్ మీడియా కంపెనీల కోసం కొత్త చట్టం తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఈ చట్టంతో, ఈ కంపెనీలు తమ ప్లాట్‌ఫారమ్‌లో ప్రచురించబడిన మొత్తం కంటెంట్‌కు జవాబుదారీగా ఉండాలి. గత కొన్ని నెలలుగా ప్రభుత్వం సోషల్ మీడియాపై నిరంతరం విరుచుకుపడుతోంది. అదేవిధంగా ప్రభుత్వం ఇప్పటికే ఈ సంవత్సరం సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల కోసం కొత్త సైబర్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నియమాలను అమలు చేసింది. అయితే, అనేక కంపెనీలు కొత్త ఐటి నిబంధనలను కోర్టులో సవాలు చేశాయి. ఢిల్లీ హైకోర్టు సహా వివిధ హైకోర్టులలో అనేక పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం ఢిల్లీ హైకోర్టు ముందు కొత్త ఐటి నిబంధనలను సమర్థించింది. ఈ నియమాలు పత్రికా స్వేచ్ఛను దుర్వినియోగం చేయడాన్ని నిరోధిస్తాయి. డిజిటల్ మీడియాలో నకిలీ వార్తల నుండి పౌరులను కాపాడతాయని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. కొత్త చట్టం గురించి ప్రభుత్వంలోని ఒక అధికారి వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా సోషల్ మీడియా పనిచేసే విధానాన్ని నియంత్రించే అనేక చట్టాలు ఉన్నాయి. కొత్త నిబంధనలో ఇంకా చాలా అనిశ్చితి ఉంది. ఇది ప్రత్యేక చట్టం కావచ్చు లేదా సవరణగా ప్రవేశపెట్టవచ్చు. డిసెంబర్ 2020లో యూరోపియన్ కమిషన్ ప్రవేశపెట్టిన డిజిటల్ సేవల చట్టంతో సహా కొత్త చట్టాన్ని రూపొందించడానికి ప్రభుత్వం యూరోపియన్ నమూనాను పరిశీలిస్తోంది. మార్గదర్శకాలు వ్యక్తిగత డేటా రక్షణ బిల్లుపై ఆధారపడి ఉంటాయని ఆ అధికారి చెప్పినట్టు జాతీయ మీడియా చెబుతోంది. దేశంలో ఫిబ్రవరిలో అమలు చేయబడిన కొత్త నియమాలు సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లను కొత్త గ్రీవెన్స్ రిడ్రెస్సల్ ఆఫీసర్‌లను మార్గదర్శకాలతో నియమించాలని, ప్రతి నెలా చర్య తీసుకున్న నివేదికలను జారీ చేయాలని కోరింది. తప్పుడు పోస్ట్‌లను పోస్ట్ చేసే వినియోగదారుల నుండి సోషల్ మీడియా కంపెనీలను కొత్త ఐటీ నియమాలు రక్షిస్తున్నాయి. డిజిటల్ సర్వీసెస్ యాక్ట్ సోషల్ మీడియా వినియోగదారులకు అదనపు హక్కులను వివరిస్తుంది. చట్టవిరుద్ధమైన కంటెంట్‌ని నివేదించడానికి వారు అనుమతించబడతారు. అమెరికాలో సోషల్ మీడియాకు సంబంధించి కఠినమైన చట్టాలు అమెరికాలోని ఫేస్‌బుక్ వంటి కంపెనీలకు ఇతర కంపెనీలకు వర్తించే అదే నియమాలు వర్తిస్తాయి. అయితే, కమ్యూనికేషన్‌కు సంబంధించి ఫెడరల్ కమ్యూనికేషన్ కమిషన్ నియమాలు అన్ని మాధ్యమాలకు వర్తిస్తాయి. అదనంగా, కాలిఫోర్నియా వినియోగదారుల గోప్యతా చట్టం వంటి రాష్ట్ర చట్టాలు ఉన్నాయి. ఇవి వినియోగదారు డేటా సేకరణ.. వినియోగాన్ని నియంత్రిస్తాయి. యూఎస్‌లో విస్తృత స్థాయిలో స్వీయ నియంత్రణ ఆధారంగా సోషల్ మీడియా ఇప్పటికీ పనిచేస్తున్నప్పటికీ, కోర్టులలో ఫిర్యాదుల సమయంలో ఈ కంపెనీల జవాబుదారీతనం స్థిరంగా ఉంటుంది. అందువల్ల, స్వీయ నియంత్రణ నియమాలు కూడా అక్కడ ఖచ్చితంగా అమలు చేయడం జరుగుతుంది. జాయింట్ పార్లమెంటరీ కమిటీ (ఏఖఅ) 2019 నుండి ఈ ముసాయిదాను చూస్తోంది. జేపీసీ నివేదిక సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లను ప్రచురణకర్తలుగా పరిగణించాలని, వ్యక్తిగత డేటా ప్రొటెక్షన్ బిల్లుకు ప్రతిపాదిత సవరణల సెక్షన్ 35 లో న్యాయమైన నిష్పత్తిని తిరిగి జోడించాలని ప్రతిపాదించింది. ప్రతిపాదిత మార్పులు ప్రజల అభిప్రాయం కోసం ఉంచుతారు. వాటిని చట్టంగా తీసుకువస్తారు. సుప్రీం కోర్టు న్యాయవాది, ఎన్జీవో సైబర్ సాథీ స్థాపకుడు ఎన్ఎస్ నిప్పునీ ఈ విషయంపై మాట్లాడుతూ సామాజిక మీడియాపై కొత్త చట్టం ముఖ్యమైనదని చెప్పారు. కొత్త నిబంధన ఆలోచన చెడ్డది కాదు. మేము సోషల్ మీడియా పెట్టెలో వివిధ రకాల మధ్యవర్తులను క్లబ్ చేయలేము. ఈ ప్లాట్‌ఫారమ్‌లోని అన్ని సమస్యలకు వినియోగదారుల సంతృప్తి అవసరం అని ఆయన పేర్కొన్నారు.


# బాలయ్య పై చర్చోపచర్చలు



అనంతపురం, అక్టోబరు 21, (న్యూస్ పల్స్)వారం రోజులుగా టీడీపీలో బాలయ్య హాట్ టాపిక్. ఆయన తీరు లాభమో.. నష్టమో.. తేల్చుకోలేకపోతున్నారట తమ్ముళ్లు. సున్నితమైన విషయాల్లో బాలయ్య టచ్ మీ నాట్‌గా ఉండాలని అనుకుంటున్నారా? ఇంతకీ ఏ విషయంలో పార్టీ ఆందోళన చెందుతోంది? మా ఎన్నికలకు ముందు.. ఎన్నికల సందర్భంగా జరిగిన సంఘటనలు సినీ ఇండస్ట్రీలో ఎంత చర్చకు దారి తీశాయో.. దాదాపు అంతే చర్చ ఇప్పుడు టీడీపీలో జరుగుతోంది. మా ఎన్నికల్లో మంచు విష్ణు గెలుపు తర్వాత మోహన్‌బాబు.. బాలకృష్ణ ఇంటికెళ్లడంతో టీడీపీ సీనియర్లు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారట. రకరకాల ఇబ్బందులతో సతమతం అవుతున్న తరుణంలో ఈ కొత్త తలనొప్పి ఏంటి? బాలయ్య వల్ల ఎలాంటి కష్టాలు ఎదురుకానున్నాయో అని టీడీపీ శిబిరంలో ఆరా తీస్తున్నారట. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి.. టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా కొనసాగుతున్న బాలకృష్ణ.. మా ఎన్నికల సమయంలో ఆచితూచి వ్యవహరించి ఉంటే బాగుండేదని పార్టీలో చర్చ జరుగుతోందట. ఇప్పటికీ రాజకీయాల్లోకి కొత్తగా వచ్చినట్టుగా వ్యవహరిస్తే పార్టీకి ఇబ్బందులొస్తాయని అనుకుంటున్నారట. యాక్టివ్ పాలిటిక్స్‌లో ఉన్న బాలయ్య ముక్కు సూటిగా కాకుండా.. కొంత లౌక్యం ప్రదర్శిస్తే ఇబ్బందులు రాబోవని లెక్కలేస్తున్నారట. ప్రకాష్‌రాజ్‌కు మెగా కాంపౌండ్ సపోర్ట్ చేసినా.. ఎన్నికల టైమ్‌లో తర్వాత జరిగిన పరిణామాలు టీడీపీలో చర్చగా మారాయి. చిరంజీవి, మోహన్‌బాబు ఫోన్‌లో మాట్లాడుకోవడం.. అందరం కలిసి పనిచేయాలనిఅనుకోవడంపైనాపార్టీ శ్రేణులు ఫోకస్ పెట్టాయి. అయితే పోలింగ్ రోజున బాలయ్యను ప్రకాష్‌రాజ్ పలకరించే ప్రయత్నం చేసినా పట్టించుకోలేదని కొందరు గుర్తు చేస్తున్నారట. ప్రకాష్‌రాజ్‌కు మెగా కాంపౌండ్ మద్దతివ్వడం వల్లే బాలయ్య పట్టించుకోలేదని అనుకుంటున్నారు. ఇదంతా సినిమా ఇండస్ట్రీ వరకే నడుస్తాయేమో కానీ.. రాజకీయాలకు కనెక్ట్ అయితే ఆ ప్రభావం పార్టీ మీద ఉంటుందని ఆందోళన చెందుతున్నారట. ఇకపై సినిమా ఇండస్ట్రీ వ్యవహారాల్లో ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు బాలయ్య ఆచితూచి అడుగు వేస్తే మంచిదని టీడీపీ నేతలు అభిప్రాయ పడుతున్నారట. బాలకృష్ణ తీరును ప్రత్యర్థులు అస్త్రాలుగా మలుచుకుని టీడీపీని రాజకీయంగా ఇబ్బంది పెట్టే ప్రమాదం లేకపోలేదని చర్చ జరుగుతోంది. గతంలోలా ఇప్పుడు రాజకీయాలు ఫేర్‌గా లేవని.. సినిమా ఇండస్ట్రీలోనూ రకరకాల రాజకీయాలు వచ్చేసిన క్రమంలో బాలకృష్ణ వ్యూహం మార్చాలన్నది ఒక వాదన. ఈ సంకట పరిస్థితి రాకుండా చంద్రబాబు లేదా లోకేష్‌లు అప్రమత్తమై బాలకృష్ణతో మాట్లాడి..పార్టీఫీలింగ్‌అర్థమయ్యేలా చెబితే బాగుండేదని టాక్. అందుకే టీడీపీ శ్రేణుల్లో చర్చగా మారారు బాలయ్య. మరి.. ఈ ఎపిసోడ్ నుంచి దూరంగా ఉండేందుకు టీడీపీ ఏం చేస్తుందో చూడాలి.

# సెకండ్ పొజిషన్ లో వచ్చేస్తున్న జనసేన

రాజమండ్రి, అక్టోబరు 21, (న్యూస్ పల్స్)వైసీపీ సర్కారు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి టీడీపీ పరిస్థితి రోజురోజుకు దిగజారిపోతోంది. ఏపీలో ప్రతిపక్ష పాత్ర పోషించాల్సిన టీడీపీ ఆ పనిని సరిగ్గా నిర్వర్తించడం లేదనే విమర్శలను ఎదుర్కొంటోంది. ఎన్నికల సమయంలో తప్ప టీడీపీ నేతలు ప్రజా సమస్యలపై పోరాటం చేయడం లేదనే భావన ప్రజల్లోకి బలంగా వెళుతోంది. దీంతో ఆపార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు సైతం క్రమంగా ఆపార్టీ గుడ్ బై చెబుతున్నారు. ఇప్పటికే పలువురు ఎమ్మెల్యేలు సీఎం జగన్మోహన్ రెడ్డికి జై కొట్టగా మరికొంతమంది పక్కచూపులు చూస్తున్నారు. దీంతో రాబోయే రోజుల్లో టీడీపీ పరిస్థితి ఏంటా? అన్న సందేహాలు కలుగుతున్నాయి. సీఎం జగన్మోహన్ రెడ్డి ముందస్తు ఎన్నికలకు వెళుతారనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో టీడీపీ నేతలు ముందస్తుగానే అలర్ట్ అవుతున్నారు. గతంలో మాదిరిగానే టీడీపీ వచ్చే ఎన్నికలకు ఒంటరిగా వెళ్లే సాహసం చేయదని ఆపార్టీ నేతలు భావిస్తున్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు సైతం గత కొద్దిరోజులుగా పొత్తులపై ఇలాంటి సంకేతాలనే ఇస్తున్నారు. తమతో కలిసి వచ్చే పార్టీలతో పొత్తు పెట్టుకునేందుకు సిద్ధమని చంద్రబాబు స్పష్టం చేస్తున్నారు. ముఖ్యంగా జనసేనతో పొత్తు పెట్టుకోవాలని చంద్రబాబు ఆరాటపడుతున్నారని టీడీపీలో గుసగుసలు విన్పిస్తున్నాయి. టీడీపీలో తాజాగా జరుగుతున్న పరిణామాలు కూడా ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. మరోవైపు టీడీపీలో ఒకరిద్దరు నేతలకు మినహాయించి మిగిలిన నేతలకు ఇటీవల ప్రాధాన్యం లభించడం లేదు. ముఖ్యంగా గోదావరి జిల్లాలో ఈ పరిస్థితి నెలకొందని తెలుస్తోంది. దీంతో ఆ ప్రాంతానికి చెందిన టీడీపీ నేతలు ముందుగానే జనసేనలో కర్చీఫ్ వేసేందుకు రెడీ అవుతున్నారు. ఈ జిల్లాల్లో జనసేన బలంగా ఉందని టీడీపీ నేతలు భావిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో భాగంగా టీడీపీ జనసేనతో పొత్తు పెట్టుకుంటే కొన్ని సీట్లను జనసేనను కేటాయించాల్సి ఉంటుంది. దీంతో ఈ జిల్లాల్లోని టీడీపీ నేతల సీటుకు ఎసరు వచ్చే ప్రమాదం నెలకొంది. ఈ పరిణామాల నేపథ్యంలో టీడీపీ నేతలు ముందుగానే జనసేన వైపు చూస్తున్నారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని టీడీపీ నేతలు ముందుగానే జనసేనలోకి వెళ్లి తమ సీటును ఖరారు చేసుకోవాలని భావిస్తున్నారు. అదేవిధంగా టీడీపీలో గత కొంతకాలంగా




ఆధిపత్య పోరు నడుస్తోంది. కాకినాడ రూరల్, రాజానగరం నియోజకవర్గ నేతలు ఇప్పటికే టీడీపీ గుడ్ బై చెప్పేందుకు రెడీ అవుతున్నారని టాక్ విన్పిస్తోంది. వైసీపీని ఓడించాలంటే జనసేనలోకి వెళ్లడమే ఉత్తమమని టీడీపీ నేతలు భావిస్తున్నారు. దీంతో ఈ నియోజకవర్గాలకు చెందిన నేతలు జనసేన వైపు చూస్తున్నారు. 2019 ఎన్నికల్లో జనసేన కేవలం ఒక్క సీటుకే పరిమితమైనా గోదావరి జిల్లాలో మాత్రం మంచి ఓటు బ్యాంకును దక్కించుకొంది. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ చెప్పుకోదగ్గ స్థానాలను దక్కించుకుంది. దీనికితోడు జనసేన అధినేత పవన్ కల్యాణ్ కొద్దిరోజులుగా జగన్ సర్కారును టార్గెట్ చేస్తూ విమర్శలు చేస్తున్నారు. దీంతో జనసేనపై ప్రజల్లో క్రమంగా నమ్మకం పెరుగుతోంది. జనసేన-టీడీపీ పొత్తు ఖరారు కాక ముందే ఆపార్టీ నేతలు ముందుగానే ఆపార్టీలోకి వెళ్లేందుకు సిద్ధమవుతుండటం విశేషం. అయితే ఈ ఏరియాల్లో జనసేన బలంగా ఉండటంతో పవన్ కల్యాణ్ వీరికి ఆశ్రయం కల్పిస్తారా? లేదా అన్నది మాత్రం ప్రశ్నార్థకంగా మారింది.

# 4 ఏళ్ల నుంచి ఆగని ఘర్షణ వాతావరణం

తిరుపతి, అక్టోబరు 21, (న్యూస్ పల్స్) ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ, టీడీపీ ల మధ్య ఘర్షణ వాతావరణం 2019 ఎన్నికల ఫలితాల తర్వాత నుంచే మరింత ఎక్కువయింది. అప్పటి నుంచే తమ కార్యకర్తలపై దాడులు చేస్తున్నారంటూ చంద్రబాబు అనేకసార్లు దీక్షకు కూడా దిగారు. గుంటూరు జిల్లాలో తమ పార్టీ కార్యకర్తలపై పోలీసులు అక్రమ కేసులు బనాయించారని, ఊరి నుంచి తరిమేశారని గుంటూరు పునరావాస కేంద్రాన్ని కూడా చంద్రబాబు ఏర్పాటు చేశారు. అలాంటి ఘర్షణ వాతావరణం ఉన్న సమయంలో బద్వేలు ఉప ఎన్నిక నుంచి పక్కకు తప్పుకోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. పోటీ నుంచి తప్పుకున్నాక చంద్రబాబు బద్వేలులో వైసీపీని ఓడించమని పార్టీ శ్రేణులకు ఎందుకు పిలుపునివ్వలేదు? తన ప్రత్యర్థి పార్టీని ఓడించమని పిలువు ఇవ్వాలంటే తాను పోటీ చేయాల్సి ఉంటుంది. ఆ పని చంద్రబాబు చేయలేదు. సంప్రదయాన్ని అనుసరించి పక్కకు తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. దీంతో పార్టీ క్యాడర్ లో కూడా నిరాశ అలుముకుంది. తొలి నుంచి చంద్రబాబు జగన్ ను ముఖ్యమంత్రిగా గుర్తించడం లేదు. అలాగే చంద్రబాబును జగన్ కూడా ప్రతిపక్ష నేతగా గుర్తించలేదు. ఈ సమయంలో బద్వేలు ఉప ఎన్నిక బరిలో ఉంటే కొంత ప్రయోజనకరంగా ఉండేది. ఇప్పుడు రాష్ట్రపతి పాలన కోసం చంద్రబాబు డిమాండ్ చేస్తున్నారు. ఆర్టికల్ 356ను తొలి నుంచి తెలుగుదేశం ప్రభుత్వం వ్యతిరేకించేది. పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిరపర్చే ఈ ఆర్టికల్ ను రద్దు చేయాలని డిమాండ్ చేసేవారు. చంద్రబాబు అధికారంలో ఉండగా తిరుపతిలో అమిత్ షా కాన్వాయ్ పై రాళ్ల దాడి జరిగింది. మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా చంద్రబాబు ధర్మపోరాట దీక్షలు చేశారు. ఇప్పుడు చంద్రబాబు రాష్ట్ర పతి పాలన కావాలని కోరుతున్నారు. అంటే అమిత్ షా చేతికి పాలన రావాలని కోరుకుంటున్నారా? అన్న ప్రశ్న తలెత్తుతుంది. అంటే గవర్నర్ పాలన అంటే బీజేపీ పాలనలోకి వెళ్లినట్లే. చంద్రబాబు పరోక్షంగా బీజేపీ పాలన కోరుకుంటున్నారా? దీనికి చంద్రబాబు వద్ద ఆన్సర్ లేదు. బీజేపీకి దగ్గరయ్యేందుకు చేసే ప్రయత్నాలే రాష్ట్ర పతి పాలన డిమాండ్ అన్న కామెంట్స్ వినపడుతున్నాయి. సంఘర్షణే బలమా... ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వాన్ని అస్థిరపర్చాలన్న ప్రయత్నం జరుగుతోంది. రోజూ ఏదో ఒక రచ్చ విపక్షం చేస్తుండటం రాజకీయంగా చర్చనీయాంశమైంది. టీడీపీ బలహీనంగా ఉండటంతో పార్టీని బలోపేతం చేసుకోవడం కోసం నిత్యం ఏదో ఒక రగడ సృష్టిస్తున్నారు. అసలే ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న ప్రభుత్వాన్ని మరింత ఇరకాటంలోకి నెట్టాలన్నది విపక్ష టీడీపీ ఆలోచనగా ఉంది. అందుకే రెచ్చగొట్టే వ్యాఖ్యలను చేస్తూ శాంతిభద్రతల సమస్య తలెత్తే పరిస్థితికి తెచ్చేందుకు శతవిధాలా టీడీపీ ప్రయత్నిస్తుంది. తెలుగుదేశం పార్టీని తప్పు పట్టడం కాదు కాని గత రెండున్నరేళ్లుగా ఏదో ఒకరూపంలో జగన్ ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలనే చూస్తుంది. అది రాజకీయమే అయినా శాంతి భద్రతల సమస్యను సృష్టించి ప్రభుత్వంపై విఫల ముద్ర వేయాలని చూస్తుంది. ఇందులో ఒకరకంగా చంద్రబాబు సక్సెస్ అయ్యారనే అనుకోవాలి. ముందుగా పార్టీ నేతలు క్షేత్రస్థాయిలో నిర్వేదంలో ఉండటం, వరస ఎన్నికల్లో ఓటములు చంద్రబాబు ఫ్రస్టేషన్ కు గల కారణాలుగా చెప్పుకోవాలి. డ్రగ్స్ వ్యవహారంలో తాడేపల్లికి తాలిబన్లకు లింకు పెట్టారు. పోలీసులే డ్రగ్స్ సరఫరా చేస్తున్నారన్నారు. ఇలా ఆరోపణలు చేసి రెచ్చగొట్టి వైసీపీయే చేజేతులా శాంతిభద్రతల సమస్యను కొని తెచ్చుకున్నట్లు చేయగలిగారు. ఇలా అన్ని విధాలుగా పార్టీని బలోపేతం చేసేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. విపక్షంలో ఉండి విమర్శలు చేయడం సహజం. సంఘర్షణ ద్వారానే లబ్ది పొందాలనుకోవడం వల్లనే రాష్ట్రంలో ఈ పరిస్థితికి కారణమయ్యాయి. చంద్రబాబులో అసహనం కట్టలు తెంచుకుని ముందు ముందు మరింత బయటపడే అవకాశముంది. అయితే వైసీపీ నేతలు జాగ్రత్తగా వ్యవహరించకపోతే పార్టీకి నష?టం జరుగుతుంది. తాను అధికారంలో ఉండగా రాష్ట్ర ప్రతిష్టను జగన్ దెబ్బతీస్తున్నారని ఆరోపించిన చంద్రబాబు ఇప్పుడు అదే పరిస్థితికి కారణమవుతున్నారు. మొత్తం మీద టీడీపీ నేతల్లో అసహనం రానున్న కాలంలో మరింత బయటపడి రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యకు దారితీసే అవకాశాలున్నాయి

## పలమనేరు పట్టణంలో విషాదం

### భర్త మరణం తట్టుకోలేక భార్య ఆత్మహత్య

పలమనేరుచిత్తూరు జిల్లా పలమనేరులో భర్త మరణాన్ని జీర్ణించుకోలేక మనోవేదన గురై భార్య ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. స్థానిక ఎస్.ఐ నాగరాజు కథనం మేరకు రంగాపురంలో నివాసం ఉంటున్న సురేష్ కుమార్ (51) ఆనారోగ్యంతో బాధపడుతున్నాడు. నాలుగురోజుల క్రితం సురేష్ ను తీసుకుని అతడి భార్య రెడ్డెమ్మ తిరుపతికి బయలుదేరింది. చిత్తూరు నుంచి రైలులో వీరు వెళ్తుండగా అండర్ బ్రిడ్జి వద్ద సురేష్ కిందపడి తీవ్రంగా గాయ పడ్డాడు. ఆస్పత్రిలో చికిత్స త్స పొందుతూ మృతి చెందాడు. మూడు రోజులక్రితం అంత్యక్రియలు నిర్వహించారు.. రెడ్డెమ్మ అప్పటి నుంచి కుంగిపోయింది.

## పోలీసు అమరవీరుల స్మారక దినోత్సవం

ఏలూరు అక్టోబరు 21, (న్యూస్ పల్స్) విధి నిర్వహణలో వీరమరణం పొందిన అమరవీరుల అందరికీ హృదయపూర్వకంగా శ్రద్ధాంజలి ఘటిస్తూనట్లు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని పేర్కొన్నారు. ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు మేల్కొని, శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం కాపలా కాస్తుంటారు. ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండుగ – పబ్బాల్ని కూడా త్యజించి, ప్రజల కోసం జీవించి, మరణించే పోలీసులకి, అందునా ప్రాణాలని పణంగా పెట్టి ప్రజల కోసం పోలీసు చేసిన త్యాగానికి సానుభూతి, గౌరవం చూపించడం మనందరి బాధ్యత, పోలీసులుగా బాధ్యత నిర్వర్తించడానికి ముందుకు రాబోతున్న వారికి విధి నిర్వహణలో నూతనోత్తేజాన్ని, స్ఫూర్తిని నింపడమే పోలీసు అమర వీరుల సంస్మరణ దినం జరుపుకోవడంలోని ప్రధాన ఉద్దేశమని మంత్రి చెప్పారు. పోలీసు విధి నిర్వహణ చాలా శ్రమతో కూడుకున్నది, ఇతర ఉద్యోగుల్లా కొన్ని గంటలకు మాత్రమే పరిమితమయింది కాదు, ఇరవై నాలుగు గంటల ఉద్యోగం ఒక్క పోలీసు ఉద్యోగమే అని మంత్రి ఆళ్ల నాని పేర్కొన్నారు. దేశ భద్రత కొరకు ప్రాణాలు అర్పించిన పోలీసుల త్యాగాలను స్మరిస్తూ ప్రతి ఏటా అక్టోబర్ 21 తేదీన మన అందరము పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకుంటున్నామని మంత్రి ఆళ్ల నాని తెలిపారు. ఈ సంవత్సరం దేశ వ్యాప్తంగా 377 మంది పోలీసులు వీరమరణం పొందారని మంత్రి ఆళ్ల నాని గుర్తుచేశారు. ఏలూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో గురువారం జరిగిన పోలీస్ అమర వీరుల దినోత్సవంలో మంత్రి పాల్గొన్నారు. పోలీసులు నుండి గౌరవ వందనం స్వీకరించారు. అమర వీరుల స్తూపం వద్ద పుష్ప గుచ్చం ఉంచి నివాళులు అర్పించారు. అమర వీరులకు జోహార్లు అర్పిస్తూ ఏర్పాటు చేసిన ర్యాలీని జండా ఊపి ప్రారంభించారు. పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ ఆవరణలో పోలీస్ అమరవీరుల స్మారక స్థూపానికి ఘన నివాళులు అర్పించిన మంత్రి ఆళ్ల నాని, కలెక్టర్ కార్తికేయ మిశ్రా, డిఐజి కె వి మోహన్ రావు, జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## సానుభూతిపై ఆశలు

విజయవాడ, అక్టోబరు 21, (న్యూస్ పల్స్) ప్రజాస్వామ్యంలో ఎవరైనా మాట్లాడ వచ్చు. భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ ఉంది. అలాగని ఇష్టమొచ్చినట్లు వ్యాఖ్యలు చేయడం సరికాదు. అదీ రాజకీయాల్లో అసలు మంచిది కాదు. టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి పట్టాభి చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయి. అనుభవం, వయసు పరంగా పట్టాభి ముఖ్యమంత్రి పై చేసిన కామెంట్స్ ను అందరూ తప్పుపట్టాల్సిందే. దానిని ఖండించకపోగా తనను చంపేస్తారంటూ పట్టాభి మరో డ్రామా మొదలు పెట్టారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నిర్మాణాత్మకమైన విమర్శలు ఎన్నైనా చేయవచ్చు. అవినీతి జరిగితే ఆధారాలతో వాటిని బయటపెట్టవచ్చు. నిజంగా ఆధారాలుంటే న్యాయస్థానాల ద్వారానైనా అధికార పక్షాన్ని ఇరుకున పెట్టొచ్చు. కానీ పట్టాభి గత కొద్ది రోజులుగా డ్రగ్స్ వ్యవహారంపై నిరాధార ఆరోపణలు చేస్తూనే వస్తున్నారు. కేవలం ప్రభుత్వంపై బురద చల్లే కార్యక్రమాన్ని పార్టీ పట్టాభికి అప్పగించినట్లే కన్పిస్తుంది. పని ఉన్నా లేకపోయినా ప్రెస్ మీట్ పెట్టి తిట్టడం పట్టాభికి అలవాటుగా మారింది. ముఖ్యమంత్రిని అనకూడని మాటలు అని చివరకు తనను చంపేయడానికి కుట్రలు చేస్తున్నారని పట్టాభి ఆరోపిస్తున్నారు. నోరు మంచిదైతే ఊరు మంచిదవుతుందన్న సామెత పట్టాభికి గుర్తుకులేదేమో. అసలు స్థాయిని ఎవరూ మర్చి పోకూడదు. ఉన్నట్లుండి ఎదగాలన్న కాంక్షతోనే ఇలాంటి పట్టాభిలు ప్రతి పార్టీలో ఉంటారు. వారిని రాజకీయ పార్టీలు ముందుగానే గుర్తించి ఏరివేయకపోతే పార్టీలే దానికి మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది. పట్టాభి చేసిన వ్యాఖ్యలతో వైసీపీ తమ కార్యాలయాలపై దాడులు చేసిందని, తమకు సానుభూతి వస్తుందని టీడీపీ ఆనందపడవచ్చు. ఇది ఒకరోజు ఉండే రచ్చ మాత్రమే. చంద్రబాబు ఇంటిపై జరిగిన దాడిని జనం మర్చిపోయారు. అందుకే ఇలాంటి ఘటనలకు ఆస్కారం ఇవ్వకుండా పార్టీ అధినేతలే చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా పట్టాభి లాంటి నోటి మీద కంట్రోల్ లేని నేతలను పక్కన పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేకుంటే భవిష్యత్ లోనూ ఇలాంటి ఘటనలే జరగక మానవు.

## ఎట్టకేలకు రోడ్డు మీదకు తమ్ముళ్లు

నెల్లూరు, అక్టోబరు 21, (న్యూస్ పల్స)తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు పార్టీని బలోపేతం చేసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. ఈసారి జనం తనను ఆదరిస్తారని, అభివృద్ధి లేని ఆంధ్రప్రదేశ్ కు తానే దిక్కవుతానని నమ్ముతున్నారు. ప్రజల్లో ప్రభుత్వం పట్ల వ్యతిరేకత కన్పిస్తుందని, దానిని క్యాష్ చేసుకునేం దుకు ప్రతి అంశాన్ని ఉపయోగించుకోవాలని చంద్రబాబు పార్టీ నేతలకు ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేస్తూనే ఉన్నారు. కానీ మరో మూడేళ్లు కార్యక్రమాలను నిర్వహించడానికి ఆర్థిక భారంగా భావిస్తున్న నేతలు కేంద్ర కార్యాలయానికి తప్పుడు నివేదికలు పంపుతున్నారు. చంద్రబాబు అధికారంలోకి రావడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. గత రెండున్నరేళ్లుగా పార్టీ స్తబ్దుగా ఉండిపోయింది. కరోనా కారణం ఒకటయితే, వైసీపీ ప్రభుత్వం టీడీపీ నేతలపై అక్రమ కేసులు బనాయించడం కూడా ఒక కారణం. అందుకే చంద్రబాబు ఇష్టం లేకున్నా నేతలపై ఆర్థిక భారం మోయలేక పరిషత్ ఎన్నికలను సయితం బహిష్కరించారు. పంచాయతీ ఎన్నికలను కూడా సీరియస్ గా తీసుకోలేదు. అనేక మంది నేతలు తాము ఇప్పటికే నష్టపోయామని, కోలుకోవడానికి కొంత సమయం కావాలని కోరడంతో ఎన్నికలను చంద్రబాబు బహిష్కరించారని పార్టీ వర్గాలు కూడా అంగీకరిస్తున్నాయి. అయితే ఎంతకాలం ఇలా జనంలోకి రాకుండా నేతలు ఉండిపోతారన్నది ప్రశ్నగానే మిగిలింది. ఇక ఎన్నికలకు మూడేళ్లు మాత్రమే సమయం ఉండటంతో ప్రజల్లోనే నిత్యం ఉండాలని చంద్రబాబు ఆదేశిస్తున్నారు. ఎప్పటికప్పుడు కార్యక్రమాలతో నేతలను, క్యాడర్ లో ఉత్తేజం నింపేందుకు ప్రయత్నిస్తున్నారు. తెలుగుదేశం పార్టీలో ఒక సంప్రదాయం ఉంది. పార్టీ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ఆ నియోజకవర్గం నేతలు ఫొటోలు, వీడియోలు కేంద్ర కార్యాలయా నికి పంపాల్సి ఉంటుంది. నేతల ప్రసంగాలు, హాజరైన క్యాడర్ తో సహా వివరంగా పంపాలి. కానీ అనేక నియోజకవర్గాల్లో నేతలు కేవలం పదిమందితోనే కార్యక్రమాలను ముగించివేస్తున్నట్లు చంద్రబాబు గుర్తించారు. ఇటీవల టీడీపీ దశలవారీగా చేసిన రైతు కోసం కార్యక్రమంలో కూడా నియోజకవర్గానికి పది మంది నేతలు మినహా ఎవరూ పాల్గొనలేదని తెలిసింది. దీనిపై చంద్రబాబు సీరియస్ అయినట్లు తెలిసింది. దాదాపు 80 నుంచి 90 నియోజకవర్గాలలో ఇదే పరిస్థితి. పది మందితో ఫొటోలు దిగి పంపించడాన్ని చంద్రబాబు తప్పుపట్టినట్లు తెలిసింది. ఇకపై పూర్తి స్థాయి వీడియోలు, ఫొటోలను పంపాలని అన్ని నియోజకవర్గ ఇన్ ఛార్జులకు చంద్రబాబు ఆదేశాలు జారీ చేసారు.

# ఆశలపై నీళ్లు చల్లుతున్న బాబు

ఏలూరు, అక్టోబరు 21, (న్యూస్ పల్స్) నియోజకవర్గ ఇన్ ఛార్జ్ పదవిపై ఆశలు పెట్టుకున్న నేతలకు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఝలక్ ఇస్తున్నారు. గత కొంతకాలంగా పార్టీ సంస్థాగత నిర్మాణం, బలోపేతంపై దృష్టి పెట్టిన చంద్రబాబు.. నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ లను నియమిస్తున్నారు. దాదాపుగా ఇన్‌ఛార్జ్ లకే టికెట్స్ అనే సంకేతం ఇస్తున్నారు. దీంతో నేతలు ఇన్ చార్జ్ పదవి కోసం.. విన్నవించుకుంటున్నారు. అయితే, ఆ విన్నపాలను చంద్రబాబు ఏమాత్రం పరిగణలోకి తీసుకోవడం లేదని టాక్ వినిపిస్తోంది.గత కొద్దిరోజులుగా టిడిపి అధినేత చంద్రబాబు పార్టీ సంస్థాగత నిర్మాణం.. బలోపేతం పై దృష్టి పెట్టారు.. అందులో భాగంగా రాష్ట్ర, పోలిట్ బ్యూరో కమిటీలు, పార్లమెంట్ కమిటీలు, నియోజకవర్గ ఇన్ ఛార్జ్ లను నియమిస్తున్నారు.. ఇందులో లోతైన కసరత్తు చేస్తున్న చంద్రబాబు నేతలు వినతులకు పరిగణనలోకి తీసుకోకుండా పనితీరు, సామర్థ్యం ఆధారంగా పదవులు ఇస్తున్నారు..పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పదవిని ఎవరికీ కేటాయించలేదు. గత ఎన్నికల్లో ఓటమి పాలైన తర్వాత నేతలెవరూ పార్టీలో లేరు. 2014 ఎన్నికల్లో పోటీ చేసి.. మంత్రిగా పనిచేసిన జవహర్‌కు 2019 ఎన్నికల్లో టికెట్ ఇవ్వొద్దని అసమ్మతి వర్గం



గొడవ చేసింది. జవహర్ కి కాకుండా ఎవరికైనా టికెట్ ఇవ్వాలని పట్టుబట్టారు వ్యతిరేక వర్గం. దాంతో అనిత కు కొవ్వూరు, కృష్ణా జిల్లా తిరువూరులో జవహర్ కి టికెట్స్ ఇచ్చింది అధిష్టానం. ఇద్దరూ ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత అనిత కు పాయకరావుపేట ఇన్‌ఛార్జ్ గా తిరిగి బాధ్యతలు ఇచ్చారు. జవహర్ ని రాజమండ్రి పార్లమెంట్ అధ్యక్షుడుగా నియమించారు చంద్రబాబు. అప్పటినుంచి కొవ్వూరు ఇన్‌ఛార్జ్ పదవి ఇస్తారని ఆశలు పెట్టుకున్న జవహర్‌కు అధిష్టానం తాజాగా ఝలక్ ఇచ్చింది.నియోజకవర్గంలో అసమ్మతి, వర్గపోరు కారణంగా ఇన్‌ఛార్జ్ ను నియమించకుండా.. టూ మెన్ కమిటీ నియమించారు చంద్రబాబు. కంఠమనేని రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి లను టూ మెన్ కమిటీగా నియమించారు. పార్టీ కార్యక్రమాలు, కార్యకర్తలు, నేతల సమన్వయం వీళ్లు చూస్తారు. దీంతో ఇంతకాలం ఇన్‌ఛార్జ్ పదవి పై ఆశలు పెట్టుకున్న జవహర్‌కు నిరాశే మిగిలింది. తన స్వంత నియోజకవర్గం కృష్ణా జిల్లా తిరువూరులో గత ఎన్నికల్లో పోటీ చేసిన జవహర్ కు.. తిరువూరులో కూడా ఇన్‌ఛార్జ్ పదవి ఇవ్వలేదు. ఇక్కడ ఇన్‌ఛార్జ్ పదవి ఆశించిన మాజీ ఎమ్మెల్యే స్వామిదాసు కి ఇవ్వకుండా.. దేవ దత్‌కు తిరువూరు ఇన్‌ఛార్జ్ పదవి కేటాయించారు చంద్రబాబు.గతంలో వ్యవహరించిన విధంగా కాకుండా.. పదవుల కేటాయింపులో చంద్రబాబు గట్టిగానే ఉన్నారని, ఎలాంటి సిపార్సులు, వినతులు పరిగణనలోకి తీసుకోవడం లేదని తెలుస్తోంది.
అన్ని సమీకరణలు, పని తీరు ఆధారంగానే పదవులు కేటాయిస్తున్నారని తెలుగుదేశం పార్టీ నేతలు చర్చించుకుంటున్నారు.

## గంజాయి మూలాలు ఏపీలోనే వున్నాయి

అమరావతిఅక్టోబరు 21, (న్యూస్ పల్స్) వైసీపీ ప్రభుత్వ ఉగ్రవాదంపై పోరు దీక్షలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ మంత్రి, శాసనసభ పక్ష ఉపనేత కింజరాపు అచ్చెన్నాయుడు ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. వైసీపీ అధికారంలోకి నాటి నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తల పై భౌతిక దాడులు చేసి, ఆర్థిక మూలాలు దెబ్బతీసినా టీడీపీ శ్రేణులు భయపడకుండా వైసీపీ అరాచకాలపై పోరాడుతున్నారు. వైసీపీ అరాచక, అవినీతి పాలనపై ప్రజల్లో వస్తున్న వ్యతిరేకత నుంచి దారి మళ్లించేందుకు ముఖ్యమంత్రి, డీజీపీ కలిసి జాతీయ చంద్రబాబు ఇంటిపై దాడి చేసినా ధైర్యంగా ఎదుర్కొన్నాం. వైసీపీ రౌడీ మూకలు దేవాలయం లాంటి టీడీపీ కార్యాలయాలపై, టీడీపీ నాయకుల ఇళ్లపై దాడులకు పాల్పడ్డారని అన్నారు. వైసీపీ డ్రగ్స్, అక్రమ వ్యాపారాలపై పట్టాభిరాం ప్రశ్నిస్తే వైసీపీ నేతలు, పోలీసులు కుమ్మక్కై ఆఫీసుపై దాడికి పాల్పడ్డారు. ఇలాంటి ఘటన దేశంలో ఎప్పుడు జరగలేదు. దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడినా దాని మూలాలు ఏపీలోనే ఉన్నాయి - ఇది వాస్తవం కాదా? ఈ విషయం ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పోలీసులు సైతం చెబుతున్నారు. మీ తప్పుల్ని ప్రశ్నిస్తే దాడులు చేస్తారా? వైసీపీ అరాచకాలను దేశానికి తెలిజేయాలని ఈ 36 గంటల దీక్ష చేస్తున్నాం. పోలీసుల సంస్మరణ దినోత్సవం సంధర్భంగా విధి నిర్వహణలో అమరులైన పోలీసులకు టీడీపీ నివాళి అర్పిస్తోందని అన్నారు.రాష్ట్రంలోని డీజీపీ, కొంతమంది పోలీసులు వ్యవహరిస్తున్న తీరుతో అమరులైన పోలీసుల ఆత్మ ఘోషిస్తోంది. ఇలాంటి పోలీసు వ్యవస్థను దేశ చరిత్రలో ఎప్పుడు చూడలేదు, గూండాలు, రౌడీలను కొంతమంది పోలీసులు కుమ్మక్కయ్యారు. డీజీపీ ఆఫీసుకు కూతవేటు దూరంలో దాడి జరిగితే కనీసం డీజీపీ స్పందించలేదు, పోలీసుల పనితీరుపై ప్రజలే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ నేతలు బూతులు మాట్లాడలేదని ముఖ్యమంత్రి అంటున్నారు.... ప్రతిపక్షంలో ఉన్నపుడు ఆయన ఏమైమాట్లాడారో ఇప్పుడు వైసీపీ మంత్రులు, నేతలు ఏం మాట్లాడుతున్నారో చర్చకు సిద్ధమా? ప్రతిపక్షంలో చంద్రబాబు ను నడిరోడ్డుపై కాల్చాలి, చీపుర్లలతో కొట్టాలని జగన్ అనలేదా? వివేకాందరెడ్డి హత్య, కోడికత్తి కేసు చంద్రబాబు, లోకేశ్ , టీడీపీకి ఆపాదించి లబ్ది పొందిన పార్టీ వైసీపీ అని అన్నారు.వైసీపీ ఎన్ని అరాచకాలు చేసినా టీడీపీ కార్యకర్తలు ధైర్యంగా రక్షణ కవచంలా పార్టీని కాపాడుతున్నారు. వైసీపీ చేసే అరాచకాల్లో మేం అధికారంలో ఉన్నపుడు 1 శాతం చేసినా మీ పరిస్థితి ఏంటి? టీడీపీని భూస్థాపితం చేయాలని జగన్ అనుకుంటున్నారు.అది జగన్ తండ్రి తాత వల్లే కాలేదు, ఇక జగన్ వల్లే ఏమవతుంది? ప్రజల కోసం పుట్టిన పార్టీ టీడీపీ టీడీపీని ఎవ్వరూ ఏం చేయలేరని అన్నారు.

## టిడిపి నేత పట్టాభి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన వైఎస్ఆర్సిపి శ్రేణులు

చిత్తూరు అక్టోబరు 21, (న్యూస్ పల్స్) పలమనేరు పట్టణంలో లో వైఎస్సార్ సీపీ ప్రధాన కార్యాలయం ఆదేశాల మేరకు సీఎం జగన్మోహన్ రెడ్డి పై, వైఎస్సార్ సీపీ పార్టీ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా వెంకటేగౌడ జనాగ్రహ దీక్ష లో పాల్గొని నిరసన వ్యక్తం చేసారు. వెంకటే గౌడ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నీపార్టీ కాదు చంద్రబాబు నాయుడు మీ మామ పెట్టిన పార్టీ, వెన్నుపోటు పొడిచి ఎన్టీ రామారావు మీద చెప్పులు వేయించిన వాడివి నువ్వు కాదా. అదే ఢిల్లీని గడగడలాడించి ఆంధ్రప్రదేశ్లో వైయస్ఆర్సిపి పార్టీని 150కి పైగా సీట్లను గెలుచుకుని దేశంలోనే అత్యంత ప్రజాదరణ కలిగిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అలాంటి వ్యక్తిని వ్యక్తిగత దూషణలు చేయడం, తగునా అంటూ టిడిపి పార్టీ పైన విమర్శలు చేశారని విమర్శించారు. మా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని అనేంత వాడివా పట్టాభి అంటూ ఫైర్ అయ్యారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పార్టీ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## గుంటూరులో టిక్కెట్లకు మంచి డిమాండ్

గుంటూరు, అక్టోబరు 21, (న్యూస్ పల్స్) కీలక జిల్లా అయిన గుంటూరు జిల్లాలో విపక్ష టీడీపీలో వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ల కోసం ఇప్పటి నుంచే ఫుల్ డిమాండ్ ఏర్పడింది. పలు కీలక స్థానాలపై కీలక నేతలు గురిపెట్టి చాపకింద నీరులా ఎవరి ప్రయత్నాలు వారు చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే సత్తెనపల్లి సీటు కోసం ఇద్దరు రాజకీయ యోధుల వారసులు పోటీలో ఉన్నారు. సీనియర్ పార్లమెంటేరియన్ రాయపాటి సాంబశివరావు తనయుడు రాయపాటి రంగారావుతో పాటు మాజీ మంత్రి, ఏపీ తొలి స్పీకర్ అయిన దివంగత కోడెల శివప్రసాదరావు తనయుడు కోడెల శివరాం ఇద్దరూ పట్టుదలతో ఉన్నారు. ఇద్దరూ బలమైన రాజకీయ కుటుంబానికి చెందిన నేతలు కావడంతో ఈ సీటు ఎవరికి వస్తుందా ? అన్నది ప్రస్తుతానికి సస్పెన్స్. పార్టీ అధినేత చంద్రబాబు సైతం వీరి మధ్య సయోధ్య వచ్చే వరకు ఈ సీటు ఇన్‌చార్జ్ పగ్గాలు ఎవ్వరికి అప్పగించేందుకు ఇష్టపడడం లేదు.పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ వచ్చే ఎన్నికల్లో అక్క నుంచి పోటీ చేసేందుకు ఇష్టడడం లేదని పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం మీదే ఆయన మనసంతా ఉంది. ఇక మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సైతం గుంటూరు పశ్చిమం మీదే కన్నేశారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ ? జనసేన పొత్తు ఉంటుందని టీడీపీ వర్గాల మధ్య నడుస్తోన్న చర్చల నేపథ్యంలో తెనాలిలో జనసేన నుంచి మాజీ స్పీకర్ నాదెండ్ల మనోహర్ పోటీలో ఉంటే అప్పుడు రాజా పశ్చిమం లేదా సత్తెనపల్లి నుంచి రేసులో ఉంటారని మరో ప్రచారం జరుగుతోంది.ఇక అమరావతి జేఏసీలో కీలక నేతగా ఒక్కసారిగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు అందరిని తనవైపునకు తిప్పుకున్న ప్రొఫెసర్ కొలికపూడి శ్రీనివాసరావు తాడికొండ మీద కన్నేశారు. ఆయన వచ్చే ఎన్నికల్లో తనకు తాడికొండ టీడీపీ టిక్కెట్ ఇస్తే.. అక్కడ నుంచి పోటీ చేస్తానని చంద్రబాబు చెప్పినట్టు తెలుస్తోంది. మంగళగిరిలో లోకేష్ పోటీ చేయని పక్షంలో అక్కడ పోటీ చేసేందుకు బీసీ నేతలు పట్టుబడుతున్నారు.బాపట్ల లోక్‌సభ స్థానం నుంచి టీడీపీ నుంచి వర్ల రామయ్య పేరుతో పాటు కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి, శలగల రాజశేఖర్ ( మాజీ ఎంపీ శలగల బెంజిమన్ తనయుడు) పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. ఇక్కడ మాజీ ఎంపీ మాల్యాద్రికి వచ్చే ఎన్నికల్లో ఛాన్సులు లేవు. ఇక నరసారావుపేట పార్లమెంటు స్థానం నుంచి ఆ ప్రాంతానికి చెందిన మాజీ మంత్రి పేరు కూడా బలంగా వినిపిస్తోంది. ఇక నరసారావుపేట లోక్‌సభ సీటుకే రాయపాటి వారసురాలు శైలజ పేరు కూడా వినిపిస్తోంది. మాచర్ల స్థానం కోసం రెడ్డి వర్గం నేతలతో పాటు బీసీ నేతలు కూడా ప్రయత్నాలు చేస్తున్నారు. మరి వీరిలో ఎవరి ప్రయత్నాలు ఫలిస్తాయో ? చూడాలి.

## ఇంజనీరింగ్, ఫార్మసీ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల



విజయవాడ: ఏపీలో ఇంజనీరింగ్, ఫార్మసీ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైంది. ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ ?ఇంజినీరింగ్, ఫార్మసీ అడ్మిషన్లు నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. దీని ప్రకారం.. ఈ నెల 25 నుంచి 30 వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్?, ఫీజుల చెల్లింపుకు అవకాశం ఉంది. 26 నుంచి 31 వరకు అభ్యర్థులు సర్టిఫికెట్ల పరిశీలించనున్నారు. నవంబర్ 1నుంచి 5 వరకు వెబ్ ఆప్షన్లు అవకాశం కల్పించారు. వెబ్ ఆప్షన్ల మార్పులకు నవంబర్ 6 వరకు అవకాశం ఉంది. నవంబర్ 10న ఇంజనీరింగ్, ఫార్మసీ సీట్ల కేటాయించగా.. నవంబర్ 10 నుంచి నవంబర్15 వరకు కాలేజీల్లో రిపోర్టింగ్‌కు అవకాశం కల్పించారు. ఇక నవంబర్ 15 నుంచి ఇంజనీరింగ్, ఫార్మసీ తరగతులు ప్రారంభం కానునున్నాయి.

## చంద్రబాబు డైరెక్షన్‌లోనే పట్టాభి బూతులు: మంత్రి బాలినేని



ప్రకాశం: చంద్రబాబు జీవితమంతా కుట్రల మయమని మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు డైరెక్షన్‌లోనే పట్టాభి బూతులు మాట్లాడారని అన్నారు. చంద్రబాబు దీక్ష అంటేనే ఒక దొంగ దీక్ష... అని మంత్రి బాలినేని విమర్శించారు.ఏపీలో కుట్రలో కుతంత్రాలు చేస్తామంటే ఊరుకోబోమని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పట్టాభి అసభ్య పదజాలాన్ని చంద్రబాబు వెనకేసుకోస్తారా? అని ప్రశ్నించారు. గతంలో.. మత విద్వేషాలు రెచ్చగొట్టడానికి టీడీపీ నేతలు రథాలు తగలబెట్టించారని బాలినేని ఎద్దేవా చేశారు.

## కర్రల సమరం 14 మందిపై కేసులు

కర్నులు, అక్టోబరు 21,(న్యూస్ పల్స్)కర్నులూ జిల్లా దేవరగట్టు కర్రల సమరంలో కొందరి తలలు పగలడానికి ఉద్దేశపూర్వకంగా దాడి చేయడమే కారణమని పోలీసులు నిర్ధారించారు. కర్రల సమరంలో పాల్గొన్న ఎల్లార్తి గ్రామానికి చెందిన 14 మంది నిందితుల్ని అరెస్ట్ చేశారు. ఉద్దేశపూర్వకంగా కర్రలతో దాడి చేస్తున్నట్లు సిసి కెమెరాలలో వీడియోలలో గుర్తించారు. కాగా, దసరా రోజు కర్నూలు జిల్లా దేవరగట్టులో కర్రల సమరం కామన్. సంప్రదాయంగా వస్తున్న ఈ వ్యవహారంలో ఇప్పుడు కొత్త, కొత్త కోణాలు బయటపడుతున్నాయి.సమరం టైమ్‌లో కొందరు దుండగులు.. ఉద్దేశపూర్వకంగా కొందరిపై దాడి చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. సీసీ కెమెరాల ఆధారంగా వారిని గుర్తించిన పోలీసులు..వారిని అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. పాత పగలతో కొందరు గిట్టనివారిపై దాడి చేస్తున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. వారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. అయితే ఇప్పటికే రంగంలోకి దిగిన వారు దాడికి కారణమైనవారిని గుర్తించేపనిలో ఉన్నారు. కర్రల సమరం చరిత్రలో ఇంత వరకు ఇలాంటి ఘటనలు జరగలేదని స్థానికులు అంటున్నారు. ఇందుకు కారణమైనవారిని కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు.సంప్రదాయం ప్రకారం ప్రతి ఏటా కర్రల సమరం జరుగుతుంటుంది. అక్కడ కర్రలు కర్రలు కొట్టుకుంటాయి. అగ్గి బరాటాలు ఒక్కసారిగా భగ్గుమంటాయి. తలలు టెంకాయల్లా పగిలిపోతాయి. కళ్లల్లో భక్తి, కర్రల్లో పౌరుషం. ప్రతి ఒక్కరిలో ఒళ్లు విరుచుకునే వీరావేశం. పోలీసులు ఎన్ని ఆంక్షలు పెట్టినా దేవరగట్టులో కర్రలు కరాళ నృత్యం చేశాయి. ఎప్పటిలాగే దేవరగట్టులో వందల మంది తలలు పుచ్చకాయల్లా పగిలిపోయాయి. మనుషుల రక్తంతో మాలమల్లేశ్వరస్వామికి రక్తతర్పణ జరిగిపోయింది.శంభో శివ శంభో అంటూ భక్తులు ఊగిపోయారు. మాల మల్లేశ్వరస్వామిని దక్కించుకునేందుకు లక్షలాది మంది కర్రలతో పోటీపడ్డారు. ఎలాగైనా అడ్డుకోవాలనే లక్ష్యంతో వచ్చిన వేల మంది పోలీసులు కేవలం చూస్తూ ఉండిపోయారంతే. రెండు వేల మంది పోలీసులు, నిఘా కెమెరాలు, డ్రోన్లు, బారికేడ్లు, చెక్‌పోస్టులు.. అయినా ఇవేమీ దేవరగట్టు యుద్ధాన్ని ఆపలేకపోయాయి. సుమారు 12 గ్రామాల ప్రజలు ఒళ్లు గగుర్పొడిచేలా కర్రలతో కొట్టేసుకున్నారు. కాని ఇక్కడే కాచుకుని కూర్చున్న ఓ బృందం కక్ష తీర్చుకుంది. కొందరు వ్యక్తులను టార్గెట్ చేసి దాడి చేసింది. బాధితుల ఫిర్యాదు మేరకు దాడి చేసినవారిపై కేసులు నమోదయ్యాయి.

## విశాఖలో అమరవీరుల సంస్మరణ దినోత్సవం

విశాఖపట్నం విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీస్ అమర వీరులకు విశాఖ పోలీస్ శాఖ ఘన నివాళి అర్పించింది.అసాంఘీక శక్తులను ధీటుగా ఎదుర్కోవడంలో తన ప్రాణాలను సైతం తృణప్రాయంగా అర్పించి చరిత్రలో నిలిచిపోయిన పోలీసులకు విశాఖ అధికారులు అంజలి ఘటించారు.పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని... విశాఖపట్నం ఆర్‌కె బీచ్ రోడ్డు వద్ద పోలీసులంతా అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ మనీష్కుమార్ సిన్హా , పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. విశాఖలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విశాఖ బీచ్ రోడ్డులో పోలీస్ అమరవీరుల స్థూపానికి పోలీస్ కమిషనర్ మనీష్ కుమార్ సిన్హా, ఎస్పీ కృష్ణారావు, పోలీస్ ఉన్నతాధికారులు నివాళులర్పించారు. అనంతరం సీపీ మాట్లాడుతూ... అన్యాయం, అవినీతి, ప్రలోభాలకు లొంగకుండా పోలీసులు విధులు నిర్వహించడమే అమరవీరులకు నిజమైన నివాళన్నారు. పోలీసులు నిజాయితీగా, నిష్పక్షపాతంగా పని చేయ్యాలని తెలిపారు. సమాజంలో ఉన్న సంఘ వ్యతిరేక శక్తులతో పోరాటం చేస్తూనే ఉన్నామని తెలిపారు. పోలీసులు విధి నిర్వాహణలో దేశం కోసం ఎంతో రిస్క్ చేస్తున్నారన్నారు. అమరవీరుల కుటుంబాలకు అండగా ఉండడమే నిజమైన నివాళని తెలిపారు. కష్టంలో ఉన్నవారికి పోలీసులు అండగా నిలవాలని సీపీ మనీష్ కుమార్ సిన్హా పిలుపునిచ్చారు.

## టీడీపీ టెర్రరిస్ట్ పార్టీలా మారింది: మంత్రి బొత్స

విజయవాడ: చంద్రబాబు ఒక ఉగ్రవాదిలా ప్రవర్తిస్తున్నారని మంత్రి బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ.. టీడీపీ టెర్రరిస్ట్ పార్టీలా మారిందన్నారు. ఒక ముఖ్యమంత్రిని పట్టుకుని బూతులు తిడితే ఊరుకుంటారా? అని ప్రశ్నించారు.ప్రస్తుత పరిస్థితులకు చంద్రబాబు కారణం కాదా? విమర్శించారు. రాజకీయాల్లో ఇలా తిట్టడం గతంలో ఎప్పుడు చూడలేదన్నారు. చంద్రబాబు చరిత్ర మొత్తం కుట్రలమయమేనని అన్నారు. ఎన్‌టీఆర్‌ను గద్దెదింపటానికి బాబు ఏంచేశారో అందరికీ తెలుసని మంత్రి బొత్స అన్నారు. టీడీపీని ఏపీలో నిషేధించాలని డిమాండ్ చేస్తామని బొత్స సత్యనారాయణ అన్నారు.

## ఆగని పెట్రో మంటలు




ముంబై, అక్టోబరు 21, (న్యూస్ పల్స్)ప్రభుత్వాలు ఏవైనా ప్రత్యేక చర్యలు తీసుకుంటే తప్ప ఇప్పుడప్పుడే పెట్రోల్ ధరలు అదుపులోకి వచ్చే సూచనలు కనిపించడం లేదు. ఇప్పటికే 110 రూపాయలు దాటిన లీటర్ పెట్రోల్ ధర త్వరలోనే 125 రూపాయలకు చేరుకునే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఎందుకంటే, పెరుగుదల బాటలో పరుగులు తీస్తున్న క్రూడాయిల్ ధరలు ఇప్పట్లో తమ పరుగును ఆపే ఛాన్స్ లేదని తెలుస్తోంది. ప్రస్తుతం బెంచ్‌మార్క్ బ్రెంట్ క్రూడ్ ధరలు బ్యారెల్‌కు 85 డాలర్ల వరకు ఉన్నాయి. ఇది వచ్చే మూడు నుండి ఆరు నెలల్లో బ్యారెల్‌కు 100 డాలర్ల వరకు పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. ఈ ధరలు 100 డాలర్లకు చేరుకుంటే, దేశీయ మార్కెట్లో పెట్రోల్..డీజిల్ ప్రస్తుత ధరల నుండి లీటరుకు రూ. 8-10 వరకు ఖరీదు అవుతాయి. రాజస్థాన్.. మధ్యప్రదేశ్ వంటి అధిక వ్యాట్ ఉన్న రాష్ట్రాలలో, ధరలు మరింత పెరుగుతాయి.రాక్ చమురు మంత్రి ఎహ్సాన్ అబ్దుల్ జబ్బారి ప్రకారం, ముడి చమురు వచ్చే ఏడాది మొదటి, రెండవ త్రైమాసికాల మధ్య బ్యారెల్‌కు 100 డాలర్లను తాకుతుంది. బ్రెంట్ ప్రస్తుత ధర 85 డాలర్లు. ఒక సంవత్సరం క్రితం ధర 42.5 డాలర్లతో పోల్చుకుంటే ఇది రెట్టింపు ధర.. ఇది ముడి అవసరాలలో 85 శాతం దిగుమతి చేసుకునే భారతదేశానికి కష్టాలను పెంచుతోంది.విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, రాబోయే కొన్ని నెలల్లో పండుగలు.. వివాహాల కారణంగా భారతదేశంలో పెట్రోలియం డిమాండ్ పెరుగుతుంది. దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు లీటరుకు 55-60 పైసలు పెరుగుతాయి. ముడి చమురు ధర బ్యారెల్‌కు 1 డాలర్ పెరుగుతుంది. అటువంటి పరిస్థితిలో, ముడిచమురు 100 డాలర్లకు చేరితే, అప్పుడు పెట్రోల్, డీజిల్ ధర రూ.10 వరకు పెరగవచ్చు.ముడి చమురు ధర కారణంగా దేశంలో పెట్రోల్ ధర రూ.110, డీజిల్ ధర రూ.100 దాటిన తర్వాత ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతోంది. అటువంటి పరిస్థితిలో, ప్రభుత్వం ముడి చమురును మెరుగైన ధరకు దిగుమతి చేసుకోవాలనుకుంటోంది. దీని కోసం రూపొందించిన వ్యూహం ప్రకారం.. చమురు శుద్ధి చేసే కంపెనీలు ముడి దిగుమతులతో విడిగా కాకుండా, కలిసి వ్యవహరిస్తాయి.పెట్రోలియం కార్యదర్శి తరుణ్ కపూర్ చెబుతున్న దాని ప్రకారం, ప్రభుత్వం ప్రైవేట్.. ప్రభుత్వ రిఫైనింగ్ కంపెనీల సమూహాన్ని ఏర్పాటు చేస్తోంది. ప్రపంచంలో ముడి దిగుమతుల్లో భారతదేశం మూడవ స్థానంలో ఉన్నందున, అన్ని కంపెనీలు గ్రూపులో వ్యవహరిస్తే, వారు బాగా చర్చలు జరపగలరని ప్రభుత్వం భావిస్తోంది.ప్రపంచ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా తెరుచుకోవడంతో డిమాండ్ బాగా పెరిగింది. పెరుగుతున్న చలి కారణంగా యుఎస్‌లో షేల్ ఆయిల్ ఉత్పత్తి క్షీణించింది. పెట్రోలియం ఎగుమతి చేసే దేశాల సంస్థ, దాని మిత్రదేశాలు (ఒపెక్+) ఉత్పత్తిని రోజుకు 4 లక్షల బారెల్స్ మాత్రమే పెంచనున్నాయి.ఒపెక్+ (ౌఖఇఅ+) ద్వారా ముడి చమురు ఉత్పత్తి పెరిగినప్పటికీ, దాని లభ్యత అవసరం కంటే 14 శాతం తక్కువగా ఉంటుంది. దీని కారణంగా, క్రూడ్ సెంటిమెంట్ బలంగా ఉందబొగ్గు ధరలు రికార్డు స్థాయికి చేరుకోవడం.. సహజ వాయువు ఖరీదైనది కావడంతో ముడి చమురు అదనపు మద్దతు పొందుతోంది.

## 5300 ఉద్యోగాలకు నోటిఫికేషన్

హైదరాబాద్, అక్టోబరు 21, (న్యూస్ పల్స్)లంగాణలో ఉన్న నిరుద్యోగులకు టీఆర్ఎస్ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. విద్యాశాఖలో ఉన్న ఖాళీలను భర్తీ చేయనున్నట్లు తాజాగా ప్రకటన చేసింది. పాఠశాల విద్యాశాఖలో ఏకంగా 5323 పోస్టుల భర్తీకి అనుమతి ఇస్తూ తెలంగాణ ఆర్థిక శాఖ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పోస్టులను తాత్కాలిక ప్రాతిపదికన చేపట్టనున్నారు. పోస్టుల భర్తీకి సంబంధించి పూర్తి మార్గదర్శకాలను త్వరలోనే ప్రకటించి. నియామక ప్రక్రియను ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు.ఇందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో 2343 ఇన్‌స్ట్రక్టర్లు, కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయాలకు937 పోస్ట్ గ్రాడ్యుయేట్ రెసిడెన్షియల్ టీచర్లు, 1435 ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులను భర్తీ చేయనున్నారు. వీటితో పాటు ఆదర్శ పాఠశాలలకు 397 ఒకేషనల్ ట్రైనర్లు, ఒకేషనల్ కోఆర్డినేటర్లు, ప్రభుత్వ కళాశాలలకు 211 బోధన సిబ్బంది పోస్టులను భర్తీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. పెద్ద ఎత్తున ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయడంతో ఔత్సాహిక నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గోస్పాడు మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన నంద్యాల సబ్ కలెక్టర్

నంద్యాల గోసుపాడు అక్టోబర్ 21 గురువారం గోసుపాడు మండల తహసిల్దార్ వారి కార్యాలయం ను నంద్యాల సబ్ కలెక్టర్ కుమారి చాహత్ బాజ్ పాయ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు..అనంతరం నంద్యాల సబ్ కలెక్టర్ కుమారి చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ గోస్పాడు మండల తాసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేయడం జరిగిందన్నారు. కార్యాలయంలోని రికార్డులను పరిశీలించగా సంతృప్తికరంగా ఉన్నాయన్నారు. మండలంలో జరుగుచున్న భూముల స్వచ్చీకరణ. భూముల రీ సర్వే . కోవిడ్ నివారణ వ్యాక్సిన్. యం డి యు వాహనాల ద్వారా రేషన్ పంపిణీ సక్రమంగా సరఫరా చేయాలని కోరారు .మరియు స్పందన కు వచ్చినటువంటి వినతులను సత్వరమే పరిష్కరిస్తున్నారా. ఇంకా ఏమైనా పెండింగ్ ఉన్నాయా అని తహసీల్దార్ మంజులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్యాలయ సిబ్బందికి భూముల స్వచ్చీకరణ పై తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది రెవెన్యూ ఇన్ స్పెక్టర్ రామచంద్రరావు గ్రామ మరియు మండలసర్వేయర్లు. వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు ఒప్పకుంటే కుప్పం నుంచి పోటీ చేసి మా సత్తా చాటుతాం

## జనాగ్రహ దీక్షలో చంద్రబాబు పై మండిపడ్డ ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి

### హాజరైన యువ నేత వై. ప్రదీప్ రెడ్డి



మంత్రాలయం అక్టోబరు 21,( విభారె) : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒప్పుకుంటే కుప్పం నుంచి పోటీ చేసి అఖండ విజయం సాధించి మా సత్తా చాటుతామని మంత్రాలయం నియోజకవర్గం హ్యాట్రిక్ ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి సవాల్ విసిరారు. మంత్రాలయంలో జనాగ్రహ దీక్షలో పాల్గొన్న వైకాపా నాయకులకు యువ నాయకులు ప్రధీప్ రెడ్డి తో కలిసి పూలమాలవేసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి మాట్లాడుతూరాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ని విమర్శించే అర్హత చంద్రబాబు నాయుడు, లోకేష్ కు లేదని వారి స్థాయికి మా ఎమ్మెల్యేలు సరిపోతారని అన్నారు. అంతకు ముందు ప్రదీప్ రెడ్డితో కలిసి గాంధీ విగ్రహం కు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వై. ప్రదీప్ రెడ్డి జనాగ్రహ దీక్షలో పాల్గొన్న వారికి పూలమాలలు వేసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు మెన్న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ లు, ఎంపిటిసి లను గెలిపించుకోలేని మీరు జగన్ మోహన్ రెడ్డిని విమరిస్తే చూస్తు ఉరుకోబోమన్నారు. చిత్తూరు జిల్లాలో మా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రెడ్డి, ఎమ్మెల్యేలు చెవిరెడ్డి భాస్కర రెడ్డి, రోజా లే మీకు బుద్ధి చెబుతున్నారని హెచ్చరించారు. చంద్రబాబు స్క్రీప్టును పట్టాభి చదివి బూతులు మాట్లాడటం సిగ్గుచేటన్నారు. సర్పంచ్, వార్డు మెంబరు కూడా గెలవలేని లోకేష్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి కి సవాల్ విసిరే అర్హత లేదని మండిపడ్డారు. జగన్ మోహన్ రెడ్డి దృష్టిలో చంద్రబాబు నాయుడు లేనేలేదని అన్నారు. సంక్షేమం చూసి ఓర్వలేకనే కోర్టులను ఆశ్రయించి స్టే తీసుకుని రావడం జరుగుతోందని హెచ్చరించారు. తిక్కారెడ్డి కి దమ్ము ధైర్యం లేదు.గ్రామీణ ప్రాంతాల్లో పర్యటిస్తున్న టీడీపీ నియోజకవర్గ ఇన్ చార్జ్ తిక్కారెడ్డికి దమ్ము ధైర్యం లేదని , ప్రశాంతంగా ఉండే గ్రామాల్లో చిచ్చు పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని,మేము మౌన వహిస్తున్నామని ఇష్టానుసారంగా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. తిక్కారెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దౌర్జన్యాలు చేస్తుందని నీవు చేసిన కార్యక్రమాలను ఎవ్వరైనా అడ్డుకున్నారా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర యూత్ కమిటీ సభ్యులు వై. ప్రదీప్ రెడ్డి, , మండల అధ్యక్షులు భీమిరెడ్డి, , ఇన్ చార్జ్ విశ్వనాథ్ రెడ్డి, సర్పంచ్లు తెల్లబండ్ల భీమయ్య అంజిని , ముక్కరన్న, ఉప సర్పంచ్ హోటల్ పరమేష్, వీరనాగుడు, వైస్ ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర, ఎంపిటిసి సభ్యులు వెంకటేష్ శెట్టి, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, రాంపురం రెడ్డి సోదరుల అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం...

### ఎస్సై షామీర్ భాష

తుగ్గలిఅక్టోబరు 21,( విభారె): మండల వ్యాప్తంగా అక్రమ ఇసుక రవాణా పై ఉక్కుపాదం మోపుతామని తుగ్గలి ఎస్ఐ షామీర్ భాష తెలియజేశారు. బుధవారం రోజున తుగ్గలి మండల పరిధిలోని గల ఎద్దులదొడ్డి గ్రామంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను సీజ్ చేసి డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ తెలియజేశారు.వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలియజేశారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణాను నిర్వహిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తుగ్గలి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీయం జగన్ మోహన్ రెడ్డి కి చంద్రబాబు నాయుడు క్షమాపణలు చెప్పాలి

### నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి




నంద్యాల అక్టోబరు 21,( విభారె)- సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ని పట్టుకుని బూతులు తిట్టిన టిడిపి శ్రేణుల పక్షాన నిలిచిన నారా చంద్రబాబు నాయుడు సీయం జగన్ మోహన్ రెడ్డి కి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ గురువారం నంద్యాల గాంధీ విగ్రహం వద్ద రెండు రోజుల నిరసన కార్యక్రమాలు చేపట్టినట్లు నంద్యాల యమ్ యల్ ఏ శిల్ప రవి చంద్ర కిషోర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కార్యకర్తలు అభిమానులు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. యమ్ యల్ ఏ శిల్ప రవి చంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ సీయం జగన్ మోహన్ రెడ్డి ని ప్రతి పక్ష పార్టీ నేతలు బూతులతో తిట్టడం సరికాదన్నారు. సామాన్యులు కూడా సీఎం ను దూషించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి తన బుద్ధి మాలిన పనులకు స్వస్తి చెప్పి రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. టిడిపి శ్రేణులు వారి భాషను మార్చుకోక పోతే ప్రజలే వారిని తరిమి తరిమి కొడతారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని హితవు పలికారు..

# పోలీసు అమరుల త్యాగాలను స్మరించు కోవడం మన బాధ్యత

### ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి

నెల్లూరు అక్టోబరు 21,( విభారె) :శాంతి భద్రతల పరిరక్షణలో అమరులైన పోలీసుల సేవలు మరువలేనివని రాష్ట్ర శాసన మండలి సభ్యులు బల్లి కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. నెల్లూరు పోలీసు పరేడ్ మైదానంలోబుధవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాసన మండలి సభ్యులు బల్లి కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా ఎస్పీ విజయ రావు, జిల్లా కలెక్టర్ కె వి ఎన్ చక్రధర్ బాబు, జిల్లా జడ్జి యామిని, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కావాలి ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డిలతో కలిసి అమర వీరుల స్తూపం వద్ద ఆయన నివాళులర్పించారు. అనంతరం సిబ్బంది నుంచి గౌరవవందనంస్వీకరించారు.ఈ సందర్భంగా బల్లి కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ,సమాజ శ్రేయస్సు కోసం పోలీసులు సెలవులు,పండుగలు లేకుండా 24 గంటలు విధులు నిర్వర్తిస్తూ శాంతి భద్రతలు పరిరక్షిస్తున్నారని ప్రశంసించారు.అమర వీరుల కుటుంబాలకు అన్నివిధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు మరువలేమని,వారిని స్మరించుకోవడం అందరి బాధ్యత. నేర పరిశోధన,ప్రజలసంరక్షణలో పోలీసుల సేవలు అజరామమం మన కళ్ల ముందు నిత్యం ఏ కష్టం కలిగినా ముందుగా గుర్తొచ్చేది పోలీసు, ఖాకీ డ్రస్ ఖరుకు దనం ఉన్న వెనుకాల ఉన్నది మనిషే కాబట్టి, వారందరికీ మర్యాద, గౌరవం, విలువ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. నిత్యం పోలీసులు చేస్తున్న పోరాటాలు, వీరోచిత సాహస చర్యలను మనం చూస్తున్నాం అని అన్నారు. వీరందరూ తమ కుటుంబాన్ని, వ్యక్తిగత జీవితాలను త్యాగం చేసి, దేశంలోని కోట్లాది మంది ప్రజల కోసం ఉద్యోగ నిర్వహణలో జీవితాలు అంకితం చేసిన వారందరికీ పాదాభివందనమన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విజయరావు మాట్లాడుతు అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ప్రాణాలుకోల్పోయిన పోలీసు అమర వీరుల త్యాగాలను ప్రతిఒక్కరూ స్మరించుకోవాల్సిన అవసరంఉందని పేర్కొన్నారు.శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర,వారు చూపే చొరవ విశేషమైందని ఆయన కొనియాడారు.విధుల్లో ప్రాణాలు కోల్పోయిన అమరులను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబరు 21వతేదీన పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని లాంఛనంగా నిర్వహిం చుకుంట ున్నట్లుతె పారు.ఇందులో భాగంగా జిల్లాలో జరిగే వారోత్సవాల్లో పోలీస్ సిబ్బంది అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ బాధితులకు న్యాయం చేయటంతో పాటు సేవా కార్యక్రమాల్లోనూ పోలీసులు భాగస్వాములు కావాలని ఆయనసూచించారు. సమాజానికి ఉత్తమ సేవలను అందిస్తూ ప్రజల నుంచి మన్ననలను పొందేందుకు విశేష కృషి చేయాలన్నారు.శాఖాపరమైనవిషయాల్లో.త్యాగం చేస్తున్న వారి సేవలు మరువలేనివన్నారు.ఈ సందర్భంగా జిల్లా జడ్జి యామిని మాట్లాడుతూ అసువులు బాసిన భరత మాత ముద్దుబిడ్డలందరికీ జోహార్లు, ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసులు మేల్కొని శాంతి భద్రతల పరిరక్షణ కోసం కాపలా ఉంటారని, ఎండా, వాన, పగలు, రాత్రి అని తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండుగ పబ్బాల్ని కూడా త్యజించి, ప్రజల కోసం జీవించి మరణించే పోలీసులకు అందునా ప్రాణాలని ఫణంగా పెట్టి, ప్రజల కోసం పోలీసులు చేసిన త్యాగానికి సానుభూతి, గౌరవం చూపించడంమనందరిబాధ్యత అన్నారు.


## ఎమ్మిగనూరులోపోలీస్ అమరవీరుల దినోత్సవం

ఎమ్మిగనూరుఅక్టోబరు 21,( విభారె) ఎమ్మిగనూరు పట్టణంలోని పోలీస్ అమరవీరులకు నివాళులు అర్పించిన పట్టణ, రూరల్ పోలీస్ సిబ్బంది. మంజునాథ్ ,సీఐ శ్రీనివాస్ నాయక్. రూరల్ ఎస్సై సునీల్ కుమార్. ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ నుండి సోమప్ప సర్కిల్ వరకు ర్యాలీగా బయలుదేరి అనంతరం పోలీసుల ఆధ్వర్యంలో అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు.దేశ ప్రజల శాంతి భద్రత కోసం ఎంతో మంది పోలీసులు ప్రాణాలర్పించి వారి త్యాగాలను కొనియాడుతూ 1959 లడక్ లో ఎంతో మంది పోలీసులు ప్రాణాలను పోగొట్టుకున్నారు ఆనాటినుండి దేశంలో ప్రతి సంవత్సరం పోలీసులు అమరవీరులకు నివాళులర్పించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కానిస్టేబుళ్లు.

# రాయచోటిలో వైఎస్ఆర్ సీపీ శ్రేణుల ధర్నా

రాయచోటి, అక్టోబరు 21,( విభారె) ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసిన తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టాభి ని శిక్షించాలంటూ ఎమ్మెల్సీ జకియాఖానం, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాష, మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహ్మాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ చెన్నూరు అన్వర్, ప్రభుత్వ అభివృద్ధి కమిటీ చైర్మన్ బేపారిమహమ్మద్ ఖాన్, కౌన్సిలర్ ఆసిఫ్ అలీ ఖాన్, రౌనఖ్ హుస్సేన్,రియాజ్ అహ్మద్,జాకీర్ హుస్సేన్ మరి కొంతమందిమంది పార్టీ శ్రేణులతో కలిసి బుధవారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఉనికిని కాపాడుకోవడానికి నేడు రాష్ట్రంలో అరాచకాలు సృష్టించి జగన్ ప్రభుత్వం పై నిందలు వేయడం హేయమైన చర్యగా వారు పేర్కొన్నారు. మా ముఖ్యమంత్రిపై టిడిపి నేత పట్టాభి అనుచిత వ్యాఖ్యలు చేయడంతో నేడు రాష్ట్రంలో వైసిపి కార్యకర్తలు,అభిమానులు ధర్నాలు నిరసనలు తెలియజేస్తున్నారనివారు చెప్పారు. ఈ సందర్భంగా వబేపారి మహమ్మద్ ఖాన్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధి చూడలేక చంద్రబాబునాయుడు డైరెక్షన్లో టిడిపి నేత పట్టాభి ఆక్షన్ రివర్స్ కావడంతో జగన్ అభిమానులకు బీపీ పెరిగి పట్టాభి పై మండిపడుతున్నారు అని ఆయన అన్నారు. పడుతున్నారన్నారు. ముఖ్యమంత్రికి చంద్రబాబు నాయుడు క్షమాపణ చెప్పాలి. టిడిపి నేత పట్టాభి ని శిక్షించాలి అంటు నినాదాలు మొదలుపెట్టారు.

# లెదర్ ఫ్రాక్ లో మలైకా వన్నె చిన్నెలు



బాలీవుడ్ ఐటమ్ బాంబ్ మలైకా ఇన్ స్టా గ్లింప్స్ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఎప్పటికప్పుడు కొత్త ఫోటో షూట్లతో మంటలు రేపడం తనకు హ్యాబిట్. యాభైకి చేరువలో ఉన్నా మలైకాలో మెరుపులకు కొదవేమీ లేదు. ఇప్పటికీ ది బెస్ట్ కాస్ట్యూమ్స్ ని ఎంపిక చేసుకుని యువతరంలో హాట్ టాపిక్ గా మారుతోంది.తాజాగా మలైకా కొత్త ఫోటో ఒకటి ఇన్ స్టాలో వైరల్ గా మారింది. గ్రీన్ లెదర్ స్లిట్ డ్రెస్ లో మలైకా తళుక్కున మెరిసింది. కాళ్లకు హై హీల్స్ ధరించి మెడలో నెక్లెస్ తో సంథింగ్ స్పెషల్ గా కనిపించింది. రెండు చేతులు వెనక్కి మడిచి తనదైన స్టైల్ ఎలివేషన్ తో ఫోజులిచ్చింది. మలైకా హెయిర్ స్టైల్ ఎంతో హైలైట్ గా కనిపిస్తోంది. ఇక తన హెయిర్ ని జడ వేసినట్టుగా వెరైటీ లుక్ ని ఆవిష్కరించింది. నిండుగా ఒళ్లంగా కప్పుకుని కనిపిస్తున్నా థైస్లిట్ లుక్ డామినేట్ చేసిందనే చెప్పాలి. కేవలం డ్రెస్ ని హైలైట్ చేయడం కోసమే ఈ ఫోటో సెషన్ లో పాల్గొంది మలైకా. ప్రస్తుతం ఈ డిజైనర్ లుక్ ఇన్ స్టాలో జోరుగా వైరల్ అవుతోంది. మలైకా ఫాలోవర్స్ తమదైన శైలి కామెంట్లను గుప్పిస్తున్నారు.మలైకా వ్యక్తిగత విషయాలకి వస్తే నటుడు అర్జున్ కపూర్ తో డేటింగ్ లో ఉన్న సంగతి తెలిసిందే. తనకన్నా వయసులో పెద్దవాడైన అర్జున్ తో పబ్లిక్ గానే చాసార్లు మీడియా కంట పడింది. పెళ్లి కూడా చేసుకుంటున్నట్లు బాలీవుడ్ మీడియా కథనాలు హీటెక్కిస్తున్నాయి. ఇటీవలే పెళ్లి గొప్పదనం గురించి చెబుతూ పెద్ద పోస్ట్ నే సోషల్ మీడియాలో షేర్ చేసింది మలైకా. ఈ నేపథ్యంలో మలైకా మనసు పెళ్లిపై మళ్లిందంటూ మీడియా కథనాలు హీటెక్కించాయి. ఇక వృత్తి పరంగా మలైకా కెరీర్ స్పీడ్ తగ్గింది. మూడేళ్లుగా సినిమా అవకాశాలు లేక ఖాళీగానే ఉంటోంది. బుల్లి తెరపైనా హోస్ట్ గా అవకాశాలు రావడం లేదు. చివరిగా గతేడాది 'ఇండియాస్ బెస్ట్ డాన్సర్' ప్రోగ్రామ్ కి హోస్ట్ గా చేసింది. తెలుగులో 'గబ్బర్ సింగ్' లో 'కెవ్వు కేక' ఐటం పాటతో ఫేమస్ అయిన సంగతి తెలిసిందే.

# 'ఆహా కళ్యాణం' బ్యూటీ ఔరా అనిపించేలా!

తెలుగు ప్రేక్షకులకు వాణీ కపూర్ సుపరిచితురాలే. కానీ'ఆహా కళ్యాణం' సినిమా అమ్మడికి అంతగా గుర్తింపు తీసుకురాలేదు. దీంతో బాలీవుడ్ లో ప్రయత్నాలు చేసి అక్కడ సక్సెస్ అయింది. బాలీవుడ్ లో 'శుద్ దేశీ రొమాన్స్' చిత్రంతో ఎంట్రీ ఇచ్చిన వాణి కపూర్ అటుపై 'బేఫ్ క్రే'..'వార్' లాంటి చిత్రాలతో ఉత్తరాది ప్రేక్షకులకు మరింత చేరువైంది. ప్రస్తుతం అక్కడ బిజీ నటిగా కొనసాగుతోంది. స్టార్ హీరోల నుంచి యంగ్ హీరోల వరకూ అందరితోనూ ఛాన్సులందుకుంటోంది. అయితే కపూర్ వంశస్తురాలైనా వాణీ పరిశ్రమలో రాణించడానికి..నిలదొక్కుకోవడానికి చాలా కష్టపడింది.ఓ వైపు కుటుంబాన్ని పోషిస్తూనే సినిమాల్లో నిలదొక్కునే ప్రయత్నాలు చేసి సక్సెస్ అయింది. ఆ సంగతి పక్కన బెడితే వాణీకపూర్ సోషల్ మీడియాలో ఎంత యాక్టివ్ గా ఉంటుందో చెప్పాల్సిన పనిలేదు. ఎప్పటికప్పుడు కొత్త కొత్త ఫోటో సెషన్లలో పాల్గొని..ఇంట్రెస్టింగ్ ఫోటోలన్నింటిని ఇన్ స్టా వేదికగా ఫాలోవర్స్ కి షేర్ చేస్తుంటుంది. ఇప్పటికే చాలాసార్లు టెంప్టింగ్ ఫోటోలతో రచ్చ చేసిన భామ మరోసారి ఇన్ స్టా వేదికగా చెలరేగిపోయింది. అయితే ఈసారి అందాల ఆరబోతకు దూరంగా ఉన్నట్లు కనిపిస్తోంది. టాప్ లో బ్లాక్ షోల్డర్ లెస్ బనియన్ ధరించగా..బాటమ్ లో డార్క్ ఆరేంజ్ వస్త్రంపై డిజైన్డ్ వేర్ ని ధరించింది.ఈ ఫోటో లో వాణీ కపూర్ ఆకర్షణీయంగా కనిపిస్తోంది. చూపరులను ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం ఫోటో ఇన్ స్టాలో వైరల్ గా మారింది. వాణీ కపూర్ సినిమాల విషయానికి వస్తే ఇటీవలే అమ్మడు నటించిన 'బెల్ బాటమ్' రిలీజ్ అయింది. కానీ సినిమా ఆశించనంతగా రాణించలేదు. ప్రస్తుతం కరణ్ మల్హోత్రా తెరకెక్కిస్తోన్న 'షామ్ శ్రీ' అనే భారీ బడ్జెట్ పిరియాడిక్ చిత్రంలోనూ నటిస్తోంది. ఇందులో రణబీర్ కపూర్..సంజయ్ దత్ హీరోలగా నటిస్తున్నారు. అలాగే అభిషేక్ కపూర్ దర్శకత్వంలో 'చండీఘర్ కరే ఆశికీల్' లో నటిస్తోంది. ఇందులో ఆయుష్మాన్ ఖురానా హీరోగా నటిస్తున్నాడు.



# కెరీర్ లో నిలదొక్కుకోవాలంటే సత్తా చాటాలి!

రౌడీ విజయ్ దేవరకొండ కథానాయకుడిగా డ్యాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ దర్శకత్వంలో 'లైగర్' తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. అనన్య పాండే కథానాయిక. పూరి దర్శకుడు. పూరి కనెక్ట్స్ - ధర్మ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. పూరి జగన్నాథ్- ఛార్మి- కరణ్ జోహార్ నిర్మాతలు. తెలుగు..హిందీ భాషల్లో అత్యంత భారీ బడ్జెట్ తో తెరకెక్కిస్తున్నారు. పాన్ ఇండియా కేటగిరిలో పలు భాషల్లో ఈ సినిమా రిలీజ్ కానుంది. చిత్రీకరణ కూడా దాదాపు పూర్తయింది. హైదరాబాద్..ముంబై...గోవా సహా కొన్ని విదేశాల్లోనూ కీలక సన్నివేశాలు చిత్రీకరించారు. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలతో సినిమాపై భారీ అంచనాలు ఏర్పడుతున్నాయి. పూరి కూడా సక్సెస్ కొట్టాల్సిన అవసరం ఉంది.'ఇస్మార్ట్ శంకర్'తో ఫామ్ లో కి వచ్చిన పూరి మళ్లీ ఫామ్ ని కోల్పోకూడదంటూ 'లైగర్' తప్పక విజయం సాధించాలి. ఈ నేపథ్యంలో స్క్రిప్ట్ పై ఎక్కువగానే వర్కౌట్ చేసి ఏరికోరి మరి విజయ్ ని హీరోగా ఎంచుకున్నారు. విజయ్ ఫాలోయింగ్ పూరి బ్రాండ్ తో 'లైగర్' పై అంచనాలు ఆకాశన్నంటుతున్నాయి. టీజర్.. ట్రైలర్ ఇంకా రిలీజ్ కావాల్సి ఉంది. వాటితో సినిమాకి మరింత బజ్ వచ్చే అవకాశం ఉంది. ఈ చిత్రంలో మాజీ బాక్సింగ్ చాంపియన్ మైక్ టైసన్ కీలక పాత్రలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవల కొంతకాలంగా టైసన్ తో కలిసి పని చేసే ఆలోచనపై విజయ్ రకరకాల హింట్స్ ఇచ్చారు. తాజాగా ఆ పాత్ర ఎలా ఉండబోతుందన్నది రివీల్ చేసారు.టైసన్ తో కలిసి పనిచేయడం ఎంతో ఉత్సాహాన్ని..ఎగ్జైట్ మెంట్ ని ఇచ్చింది. మహాబలుడు నాపై విసిరిన పంచ్ లేవి నాకు డైరెక్టుగా కనెక్ట్ కాకూడదని ఆశపడుతున్నా. అతని పంచ్ లో పవర్ అలా ఉంటుంది మరి. అతనితో బాక్సింగ్ సన్నివేశాల చిత్రీకరణ సమయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నాను. టైసన్ ని ఎప్పటికీ ప్రేమిస్తూనే ఉంటాను. అతనిలో ఇప్పుడు చాలా మార్పులు కనిపిస్తున్నాయ ని విజయ్ అభిప్రాయపడ్డాడు. మిగతా నటీనటులు కూడా సినిమా కోసం చాలా కష్టపడి పనిచేసారు. ఎవరి పాత్రకు వారు పూర్తిగా న్యాయం చేసారు. అనన్య పాండే చక్కగా నటించింది. అనన్య నటను చూసి తప్పకుండా ఆమెని ప్రేమిస్తారని విజయ్ అన్నారు.కెరీర్ గురించి కూడా విజయ్ ఓపెనయ్యారు. ఈ రంగంలో ఎవరికి వారు శ్రమిస్తున్నారు. ఎదిగేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రతి ఒక్కరూ కెరీర్ బెటర్ గా ఉండాలనే తపనతోనే పని చేస్తున్నారు. సినీపరిశ్రమ లో చాలా పోటీ ఉంటుంది. దానిని తట్టుకుని నిలదొక్కుకునేందుకే ఈ పోరాటం. చక్కని నటనతో సత్తా చాటితేనే ఇక్కడ ఉంటారు. లేదంటే ఒకానొక సమయంలో ఇక్కడి నుంచి వెళ్లిపోవాల్సి ఉంటుంది. మేమంతా చాలా హార్డ్ వర్క్ చేస్తున్నాం. అనన్య కూడా లైగర్ లో తన పార్ట్ ని చక్కగా చేసింది. లైగర్ లో తన పెర్ఫామెన్స్ ని చూసేందుకు అంతా ఆసక్తిగా ఉన్నాం.. అని తెలిపారు.




# ఎల్లప్పుడూ మనదే విజయం.. ఈసారి కూడా!



క్రికెట్‌లో దాయాదుల పోరు ఎల్లప్పుడూ ఆసక్తికరంగానే ఉంటుంది. ముఖ్యంగా ఇండియా- పాకిస్తాన్ మ్యాచ్ అంటే క్రీడా ప్రపంచం దృష్టి మొత్తం దీనిపైనే ఉంటుందంటే అతిశయోక్తి కాదు. టీ20 వరల్డ్‌కప్ టోర్నీలో భాగంగా అక్టోబరు 24న మరోసారి రసవత్తరపోరు ఆరంభం కానుంది.అయితే, పొట్టి ఫార్మాట్ ప్రపంచకప్ ఈవెంట్‌లో చిరకాల ప్రత్యర్థుల మధ్య జరిగిన పోటీలో ఎల్లప్పుడూ టీమిండియాదే పైచేయి అని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. శనివారం నాటి హై ఓల్టేజ్ పోరుకు ముందు... టీ20 వరల్డ్‌కప్ చరిత్రలో ఐదుసార్లు పాకిస్తాన్‌తో ముఖాముఖి తలపడిన భారత జట్టు సాధించిన విజయాలను ఓసారి గుర్తుచేసుకుందాం. తొట్టతొలి వరల్డ్ టీ20 టోర్నీలో దర్బన్ వేదికగా జరిగిన సెప్టెంబరు 14 నాటి మ్యాచ్‌లో టీమిండియా ఘన విజయం సాధించింది. మ్యాచ్ టై కాగా... బౌల్ అవుట్‌లో థ్రిల్లింగ్ విక్టరీ సాధించింది. జోహన్నస్‌బర్గ్‌లో జరిగిన 2007 ఫైనల్ మ్యాచ్‌లో ధోని సేన.. పాకిస్తాన్‌ను ఓడించిన తీరును అభిమానులు ఎప్పటికీ మర్చిపోలేరు. ఆఖరి వరకు ఉత్కంఠగా సాగిన పోరులో చిరకాల ప్రత్యర్థిపై 5 పరుగుల తేడాతో విజయం సాధించి మొదటి టీ20 ప్రపంచకప్ ట్రోఫీని ముద్దాడింది.కొలంబోలో జరిగిన మ్యాచ్‌లో భారత్.. పాకిస్తాన్‌పై ఘన విజయం సాధించింది. 128 పరుగులకే ప్రత్యర్థి జట్టును కట్టడి చేసి జయభేరి మోగించింది. ఈ మ్యాచ్‌లో విరాట్ కోహ్లి.. మూడు ఓవర్లు బౌలింగ్ చేసి... ఒక వికెట్ తీయడం విశేషం.ఢాకాలో జరిగిన ఏకపక్ష పోరులో టీమిండియా పాకిస్తాన్‌పై జయభేరి మోగించింది.



భారత బౌలర్లు విశ్వరూపం ప్రదర్శించడంతో 130 పరుగులకే పాక్ తోకముడిచింది.సూపర్-10 గ్రూపు-2లో భాగంగా కోల్‌కతాలో జరిగిన పాకిస్తాన్‌తో జరిగిన పోరులో ధోని సేన 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న టీమిండియా... బౌలర్లంతా మెరుగ్గా రాణించడంతో 118 పరగులకే దాయాదిని కట్టడి చేయగలిగింది.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**